
# ఆశ్రయం

నాటకం

ఆదివిష్ణు



ఇందులో చెన్నకేశవులు, రామదాసు, సత్యం, మల్హార్రావు, చక్రపాణి, సీత, మరియూ శ్రీ పి నారాయణరెడ్డిగారి పాటా వున్నారు ఇందులో పాట మినహా అందరూ అంతా కేవలం కల్పితం ఎవర్నీ ఉద్దేశించి ఈ నాటకం రాయలేదు

▣ (చెన్నకేశవులు మేడ అలంకరణ తగ్గట్టుగానే వుంది సమయం ఉదయం లో నెక్కడ్నుంచో సీత పాడుకుంటూ హాల్లోకి వచ్చింది టీపాయ్ మీద గుడ్డ సవరిస్తోంది)

సీత

వచ్చినావా నీవు
వాసంత రాణీ
వన్నెచిన్నెల మేని
వలి మబ్బులాని వచ్చి—
నీ రాకకై వేచి
దూరాన నిను జూచి
పులకరించెను తరులు
పొంగి పోయెను గిరులు వచ్చి

పాట మధ్యలోనే, సత్యం వొచ్చి నించున్నాడు గుమ్మం దగ్గిర కదిలి లోపలికి రాబోతుండగా కాలి కేదో తగిలి శబ్ద మయ్యింది సీత పాట నాపి— అడిగింది

సీత ఎవరు? ఎవరది?

సత్య నేను సత్యాన్ని ఎంత చక్కగా పాడేవు సీతా!

సీత ఎంత సేపయింది బావా, నువ్వొచ్చి

సత్య ఇప్పుడే క్షణం క్రితం వచ్చేను గుమ్మంలోనే నించుని నా అదృష్టంకొద్దీ నీ పాటని విన్నాను

సీత (నవ్వింది) బలేవాడివి బావా, నా పాట వినేం దుకూ నీకు అదృష్టం కలిసి రావాలా?

సత్య నిజం సీతా, నేను పాడమని కోరినప్పుడు నువ్వింత చక్కగా పాడగలవా?

సీత పోనీలే బావా, నా పాటని నువ్వయినా మెచ్చు కుంటున్నావు అదే చాలు ఇంకా నిలబడేవున్నావా! కూచో బావా! (కుర్చీలాగింది)

సత్య ఫర్వేదు నే నాట్టే సేపు ఇక్కడ వుండను. మావయ్య ఇల్లు దాటడం చూచి వచ్చేను ఏ నిమిషానికైనా మావయ్య తిరిగి రావచ్చుగా

సీత నాన్న ఇంతలో తిరిగి రాడేమో ఎన్నికల హడావిడిలో తిరుగుతున్నాడు రాకరాక వచ్చేవు మళ్ళా ఎప్పుడొస్తావో ఏమో? కాసేపు కూర్చో

సత్య (కుర్చీలో కూర్చున్నాడు) నే నివాళ మా వూరు వెడుతున్నాను సీతా! అమ్మకి ఒంట్లో బాగో లేదుట

సీత మళ్ళా ఎప్పు డొస్తావు?

సత్య ఏకంగా రిజల్ట్సు తెలిసింతర్వాతనే వస్తాను.

సీత అన్నట్టు బావా! పరీక్ష లెలా రాసేవు?

సత్య పాసవుతాను

సీత ఇంకా చదువుతావా?

సత్య డబ్బు కావద్దూ?

సీత (సత్యానికి దూరంగా కదిలి అన్నది) ఈ డబ్బు పాపిష్ఠిది బావా! మా నాన్న దగ్గిర డబ్బు చాలా వుంది ఆ డబ్బుతో నాన్న సుఖపడుతున్నానని అనుకొంటున్నాడే తప్ప, ఎప్పుడో ఒకప్పుడు ఈ డబ్బే ఆయన అపోన్ని తినేసి, ఆయన కట్టుకుంటూన్న ప్రపంచంలో యింత దుమ్ము పోసి పోతుందనీ తెలుసుకో లేక పోతూన్నాడు. నీ దగ్గిర ఆ డబ్బు లేదు నీ దగ్గిరే ఆ డబ్బుంటే దానికో చక్కని రూపాన్నిచ్చి— ఒక మంచి ప్రయోజనం కొరకు ఉపయోగించే వాడివి

సత్య అప్పుడు మీనాన్న నన్ను గౌరవించేవాడు.

సీత నాన్న విషయం తలుచుకున్నప్పుడు జాలి కలుగుతోంది బావా! చాలా తెలివి గలవాడినని ఆయన అనుకుంటున్నాడు ఆయన్ని ఆశ్ర యించిన మనుషు లందరూ విశ్వాసపరులనీ, తన మంచినే కోరే శ్రేయోభిలాషులనీ భ్రమ పడుతున్నాడు మాయమాటలు చెప్పి మీకేం ఫర్వేదనే మత్తుమందు ప్రయోగించి రాబోయే ఎన్నికల్లో పోటీ చేయవలసిందిగా ఈ మను షులు నాన్నని వొత్తిడి చేస్తున్నారు పదవీ వ్యామో హం, కీర్తికండూతి మనిషినెంతటి వాడిన్నైనా లొంగదీసుకుంటాయనే సూక్తి నాన్నపట్ల

నిజమ్మా అది.

సత్య: మావయ్య నువ్వనుకున్నంత సామాన్యుడు గాడు. ఆయనెవరికీ ఎప్పుడూ లొంగిపోడు. లొంగిపోవడమంటూ జరుగుతే, ఒకబలమైన కారణం వుండాలి— లాభం కనుపించాలి సీతా, ఈమేడనెలా కట్టించేడు మావయ్య? వేలకి వేలు సంపాయించే ఉద్యోగా? లక్షాధికారి బిడ్డడా? ఏంకాదె!

సీత: కన్నతండ్రిని దోషిగా ఎంచే దౌర్భాగ్యురాలినై పోయేను. కానీ తప్పదం లేదు. నాన్నగురించి నాకు బాగా తెలుసు. ఇన్నాళ్ల పెంపకంలో ఒక్కనాడు గూడా ఆయన నన్ను మనసారా పలుకరించలేదు. నాకేం కావాలో ఆయనకి తెలీదు. నన్ను చెప్పనివ్వడు. ఇక్కడ నేను రాయిలా బతుకుతున్నాను బావా! అమ్మంటూ వుంటే నాస్థితి ఇంత అధ్వాన్నంగా వుండేది కాదేమో.ఆడపిల్లగురించి తల్లికే ఎక్కువ తెలుసంటారు. ఈ ఇంట్లో నాకా అదృష్టంలేదు. (పేలవంగా నవ్వి అన్నది) నాన్న గ్గూడా అమ్మలేదుగదా , నన్నాయన 'అమ్మా'అని పిలువగూడదు? కరిగిపోయేదాన్ని.

సత్య: (గలగలా నవ్వేడు) మంచిముచ్చటే! బాగుంది సీతా!

సీత: బావా!

సత్య: చెప్పుసీతా!

సీత: మళ్లీ, తిరిగి తొరగా వొచ్చెయ్బావా! ఎందుకో సరిగ్గా చెప్పలేను గానీ, నాకు భయంగా వుంటోంది.

సత్య: భయమా?

సీత: అవును భయమే. నాన్న ఎప్పుడెలా మారి పోతాడో వూహించలేకుండా వున్నాను. నాకిష్టం లేని పనులెన్నో చేస్తున్నాడు. చివరికి—నా విషయంలోనూ అన్యాయం చేస్తాడేమోనని భయంగావుంది. నీకలా అనిపించడం లేదా?

సత్య: (ఆవేశంగా అన్నాడు) నాకు నువ్వు కావాలి. నీకోసం నేనేదైనా చేస్తాను.

సీత: మగవాడివి గనుక నువ్వంత ధీమాగా చెప్ప గలిగేవు. ఆడ పిల్లకి ఆ తెగువ కూడదు గదా! నేను మాటాడ బోయేది మన పెళ్లి విషయం. అమ్మ వుంటే, ఆవిడే అన్నివిషయాలూ సంప్రదించేది. నాకు నేనే అమ్మనీ, అన్నీను. సిగ్గు విడిచి మాటాడుతున్నాను. ఏమీ అనుకోవద్దు.

సత్య: నీదుస్థితి నాకు తెలుసు. చెప్పదలచుకున్నదేదో నిర్భయంగా చెప్పు.

సీత: నాన్నవాక్యం నీకు తెలీంది కాదు. నాపెళ్లి విషయంలోనూ - 'లాభాన్నే' ఆశించే బేరగాడాయన. నాన్న చేతుల మీద నాకు పెళ్లి జరగదు. అమ్మకమే జరుగుతుంది. నన్ను దూరం చేసుకోడం నీకుగానీ నాకు గానీ మంచిదికాదు. అవునా?

సత్య: వింటున్నాను. చెప్పు.

సీత: ఇంకేం చెప్పను బావా!ఇంతకంటే నీఆడపిల్లైనా ఏం చెబుతుంది?

సత్య: నీతోగాని నాపెళ్లి పెళ్ళేగాదు. ఇప్పటికే నీకు అలా అన్యాయం చేసేను. అది కాదన్నట్టు నిన్ను దూరం చేసుకోడం గూడానా?

సీత: నాకు అన్యాయం చేశావా?

సత్య: నెమ్మదిగా అంటావేం? నీకళ్లుపోగొట్టి నేన్నీకు అన్యాయం చేశాను. ఇంత సుందర విగ్రహానికి అపచారం చేసేను సీతా! పదేళ్ల క్రితం ఆపాడు దీపావళిని అప్పుడే మరచేవా సీతా? ఆనాడు ఈ చేతులే కదూ నీకళ్ల పోగొట్టింది.

సీత: వొద్దులేబావా! గుర్తుచేయకు. అది మంచికే జరిగిందని చెప్పి చాలా తడవలు అనుకున్నాను. ఆ దీపావళిని నేనెప్పుడో మరిచేను.

సత్య: సీతా, మనపెళ్లి ఎలా కాదో నేనుచూస్తాను. అధైర్యపడొద్దు. నేనిక్కడికి వచ్చింది గూడా ఈమాట చెప్పడానికే. మావయ్య ఎన్నికల గొడవల్లో నిండా మునిగిపోయేడు. ఇవాళ ఏం చెప్పినా వినిపించుకోడు. అసలు నేనొచ్చినట్టు తెలుస్తేనే మండిపోతాడు. ఈవేడి తగ్గనివ్వు. నేనే స్వయంగా వొచ్చి మావయ్యని అడుగుతాను. మన బంధుత్వాన్ని ఎలా కాదంటాడో చూస్తాను. ధైర్యంగా వుండు.

సీత: (కళ్లుతుడుచుకుంది) నువ్వింత చెబుతున్నా నా మనస్సు కుదుట పడటంలేదు..

సత్య: నన్ను నమ్ము సీతా, ప్రమాణం చేసి చెప్పేదా?

సీత: అంతమాటనకు.నేను నాన్నలాటి మనిషిని గాదు. అమ్మ గుర్తుందా నీకు?ఆవిడేం చేసిందో తెలుసా? మీక్కనిపించడం మాని నాకు కనిపిస్తోంది. ఆమె దివ్యస్వరూపం, నాగుడ్డిలోకం నిండా వెలిగిపోతోంది. నన్నోదారుస్తుంటుంది,లాలిస్తుంటుంది. నాన్నని క్షమించమని కోరుతుంటుంది. ఎగతాళికీ, అనాదరణకీ కృంగిపోవద్దని హెచ్చరిస్తుంది. ఇంత చీకటిలో అమ్మే లేకపోతే ఈసీత బతికేదా?

సత్య: అవును సీతా! నిజం చెప్పేవు. సెలవలు పూర్తయ్యేలోగా వొస్తాను. అంతవరకూ నిబ్బరంగా వుండు. సరేనా?

సీత: (తలూపింది).

సత్య: అయితే వెళ్లిరానా?

సీత: (మళ్లీ తలూపింది)

సత్య: ఒక కానుకిస్తావా? మాయింటి దాకా రదాచు కుంటాను.

సీత: ఏమివ్వను?

సత్య: ఆగిపోయిన ఆపాటని మళ్లీపాడు. హృదయంలో నీపాటని దాచుకుని వెళ్లిపోతాను. పాడు సీతా!

సీత: (పాడింది)

నీచల్లనౌ పాట
పొగిపోయిన బాట
మొలిపించె స్వప్నాల
పలికించె కావ్యాల "వచ్చి"

(చక్రపాణి వొచ్చిరావడంతోటే గబగబా చప్పట్లు చరిచేడు. సీత ఆగిపోయింది. సిగ్గుపడింది. సత్యంతో అన్నది)

సీత: పూలమొక్కలకి నీళ్లు పోయాలి బావా!వొస్తాను [illegible] వున్నాదంది.

(చక్రపాణిని అసహ్యంగా చూసేడు సత్యం. చక్రపాణి చాలా తాపీగా అన్నాడు.)

చక్ర: సారీ బ్రదర్! పాట పూర్తయిందనుకున్నాను.

సత్య: ఇంతమాత్రానికే 'సారీ' చెప్పాలా?

చక్ర: అయితే పుచ్చుకోమాకు. ఎప్పుడో మీ మావయ్య లేనివేళ చూచుకుగాని రావు. వొచ్చినవాడివి తాపీగా సీతపాట వినాలనుకున్నప్పుడు, సరిగ్గా పాపకంలో పుడకలాగా చేరకొచ్చిపడ్డాను. నా సంగతంటావా, ఈ పాటలు రోజూ వింటూన్న వాడిని, సరిగ్గా,నాగదికి పదిహేనడుగుల దూరంలో పూలమొక్కలకి నీళ్ళు పోస్తూ పాడుతుంది సీత. అదేమిటో ఖర్మ, ఎప్పుడు విన్నా ఈ పాట కొత్తగా వుంటుంది నాకు. అందుచేత పాట పూర్తయిపోయిందనుకున్నాను.

సత్య: ఇంతకీ అపాట పూర్తి కాలేదని ఎలా తెలుసుకున్నావ్?

చక్ర: వేరే, ఎలా అని అడగాలటయ్యా సత్యంనీ మొహం చూస్తుంటే తెలీడంలే? సత్యం! నేనొటి అడుగుతానుగాని ఏమీ అనుకోవుగదా?

సత్య: అడుగు.

చక్ర: మనిషికి అభిమానమే ధనమని చాలామంది అంటారు. ఆ అభిమానం కాస్త వీధులపాలైంతర్వాత అతను బతికి ప్రయోజనం లేదని నేనంటాను. మీమావ మహాశయుడు నెత్తినోరు కొట్టుకుంటూ, నీపట్ల చాలా అమర్యాదగా ప్రవర్తిస్తున్నాను నువ్విక్కడికి రావడం ఏం బాగుంటుంది?

సత్య: నేను సీతని ప్రేమిస్తున్నాను పాణీ!

చక్ర: సీతనిగాక మీ మావని ప్రేమిస్తున్నావని నేను మాత్రం ఎలా అనుకుంటాను? అయితే సీత కోసం మీమావ ఎంతగోల చేసినా భరిస్తావంటావా?

సత్య: మావయ్య అలా అరుస్తాడే గాని, ఆయన అరిచినంతమాత్రాన మాసంబధం ఎక్కడికి పోతుంది? ఆయన కాదన్నా, సీతని చూచి పోడానికి నాకు అధికారం వుంటుంది. వుంది.

చక్ర: అధికారమంటున్నావు గనక ఒకపని చెయ్యరాదూ?

సత్య: ఏమిటి?

చక్ర: వన్ఫైన్నైట్...విత్సంరెడీ కేష్. అఫ్కోర్స్ కేష్ మీ మావదేలే! అంతా ప్లాన్ చేసింతర్వాత... ఉష్..అంతే. ఎగిరిపోండి.

సత్య: ఎగిరిపోడమా?

చక్ర: వేరే మార్గం లేదు. ప్రేమ పక్షులు ఎగిరిపోవాలి. అంతేగాని డ్యూయెట్లు పాడుకుంటూ కూర్చోవు.

సత్య: ఏమో. ఈ ఎగిరిపోడాల్లో నాకు నిజాయితీ కనుపించదు.

చక్ర: చూస్తుండు సత్యం! నువ్విలాగే మడికట్టుక్కూచుంటే ఎవడో నాలాటి రోగ్ సీతమెళ్లో తాళిగట్టేసి నీప్రేమకి మంగళహారతి పాడేయగలడు.

(సత్యం దొడ్డి గుమ్మందగ్గరనుంచుని, పూల మొక్కలకి నీళ్ళు పోస్తూన్న సీతనిచూస్తూ అన్నాడు.)

సత్య: నాకు సీతంటే ప్రేమెక్కువే కాదు—సీత కథ మీద జాలిగూడా వుంది.

చక్ర: ఏవిటాజాలి? గుడ్డిదనా?

సత్య: పాణీ!

చక్ర: నేను వున్న మాటే అన్నాను సత్యం.

సత్య: సీత నీకు కేవలం గుడ్డిపిల్లగానే కనిపించిందేమో! మల్లెపూవు, మలయమారుతం, వెన్నెల రేఖ, గలగలపారే సెలయేరు—ఇవన్నీ భూమ్మీద వెలిసినట్లే సీత గూడా వెలిసింది. దురదృష్టం కొద్దీ ఒక అల్పబుద్ధికి కూతురయ్యింది. దౌర్భాగ్యం కొద్దీ అంధురాలైంది.

(పూలమొక్కలదగ్గర సీత పాడుతోంది—)

నీమోవులే రువ్వ
అందాల తొలినవ్వు
చిరుపూల కవ్వించె
విరగబడి నవ్వించె ॥వచ్చి॥

వినవోయ్ విను. హృదయంలో దాచుకున్న అమృతాన్ని వొలికిస్తూన్న సీత దేవతకాదంటావా? తన కంఠ మాధుర్యంతో మనిషిని పరవశింపచేసే సీతని మామూలు పడుచుగానే భావిస్తున్నావా? సీత కేవలం గుడ్డిపిల్లేనా? మూర్తీభవించిన మంచితనమే సీత. ఈ మోసాలు దాగాకోరు జీవితాలూ, హింసలూ అన్నింటికీ అతీతంగా బతుకుతూ— కేవలం పువ్వుల్లో పూవుగా మారి ఆపూలతోనే శోభిస్తున్న వనకన్య సీత.

(సీత పాటతో పాటు సత్యం ఆవేశం గూడా ఆగిపోయింది.)

చక్ర: ఏంచెప్పాలో తోచింది కాదు. ఈకవిత్వం మీ మావదగ్గర చెప్పు సత్యం. కూతురింత గొప్పదని ఆయనకి తెలీదు పాపం.

# ఆశ్రయం

సత్య: ఆయనకి సీత ముఖ్యం కాదు. సీతకన్నా విలువైన వ్యవహారాలు చాలా వున్నాయి. ఆ మనిషికి చదువులో డిగ్రీలు లేకపోయినా, లౌక్యంలో మాస్టరైపోయేడు. నువ్వే భాషలో మాటాడు గాక—నీమనసేవిటో తెలుసుకు వ్యవరించే లౌక్యం ఆయన సొంతం. ఇవాళ కౌన్సిలర్ రేపు యమ్మెల్యే, మినిస్టర్, ఈ గాడిలోనే బడితే దేశనాయకుడు. కన్న కూతురి మనసు తెలుసుకునే సావకాశం లేదు. మా అమ్మని ఈ ఇంటి గడపతొక్కరాదని శాసించేడు. అక్కా తమ్ముడు అనే అభిమానమే లేని మనిషికి ఎవరో ప్రజలు కనుపించడం కల్ల. ఇవాళ ఒకమేడ కట్టుకుని వూరేగుతాన్న ఈమనిషి రేపు...

చక్ర: ఆగిపోయేవేం? పూర్తి చెయ్. దేశాన్నే అమ్మేస్తాడను. వాక్యంచెం సరదాగా వుంటుంది.

(సత్యంమాట పూర్తి చేయకపోడానికి కారణం లేకపోలేదు. అప్పుడే అక్కడికి వచ్చిన వాడు సుబ్బారావు. అతను చెన్నకేశవులి అప్ప కొడుకు. వోస్తూనే అన్నాడు.)

సుబ్బా: దేశాన్నే అమ్మేస్తున్నారు ఏవిటి కథ? కొంచెం వాడిని చూపించండి. మందగ్గరో చిన్న సైజు దేశం వుంది. అగ్గిపెట్టె వుందా చక్రపాణి గారూ! (సత్యంతో) ఇంత పొద్దున్నే వొచ్చేవ్ బావా ఏవిటో విశేషం? కాయుట, చక్రపాణి దగ్గర రామదాసు ఆల్లాడి పోతున్నాడు —ఎవరి కోసమో? ఏమో?

చక్ర: ఇంతకీ మీకు అగ్గిపెట్టె కావాలా వద్దా?

సుబ్బా: కావాలి. బావా నీకు సీత కనుపించలే..పూల..

చక్ర: (అగ్గిపెట్టె యిచ్చేడు) ఇంద ముందు ఒకవిషయం పూర్తి కానివ్వండి.

సుబ్బా: (సిగరెట్టు ముట్టించుకున్నాడు) అలాగేసార్. సో— నిప్పంటించుకోడం పూర్తయింది. లేవడంతోటే బాబాయి నన్ను బజారు తోలేసేడు. రోడ్డుమీద అడుగు పెట్టేనో లేదో ఏక్సిడెంట్..

చక్ర: మీకే?

సుబ్బా: కాదులేండి. మొత్తానికి చావు కొద్దిలో తప్పి బయటపడ్డాడు. తిన్నగా చౌదరిగారింటికి వెళ్ళి బాబాయి ఖబురు చెప్పి ఇదుగో ఇప్పుడొస్తున్నా. (కుర్చీలాక్కుని కూర్చున్నాడు) చక్రపాణిగారూ! పరీక్ష లెలా రాసేరు? నాపరీక్ష గోవింద. ఆరునూరయ్యేది, నూరు ఆరయ్యేది మనం పాసవ్వం.

చక్ర: అలా అనకండి.

సుబ్బా: నేనలా రాసిస్తానండీ.

సత్య: సుబ్బారావ్!

సుబ్బా: నామాట బావా! మనమంటే నేనన్నమాట. నేను పాసవ్వను అంతే. అయ్యా మేస్టారూ తెల్లవారు ఝూమున వొచ్చేకల నిజమవుతుందంటారా? ఎంచేతంటే, ఇవాళ తెల్లవారు ఝూమున ఒక కలొచ్చింది నాకు. చెన్నకేశవులు బాబాయి నన్ను ఉతికేస్తున్నాడు.

చక్ర: ఉతకడమా?

సుబ్బా: యస్. నిజమండి! బాబూ! ఆయనచొక్కా ననుకున్నాడో ఏమో, నీళ్లలోముంచి బండమీద ఉతికేస్తున్నాడు. నేన్నిచొక్కాను కాదు బాబాయ్, ఉతకడం ఆపు బాబాయ్ అని నేనేమో ఒకటే కాకిగోల. అరగంటగ్గాని ఉతకడం ఆపేడు కాదు.

చక్ర: ఆతర్వాత ఎండబెట్టాడా?

సుబ్బా: అరే కనిపెట్టేసేరే? సూక్ష్మగ్రాహులండి బాబు. ఎండబెట్టేడు సార్. ఎండబెట్టి వెళ్ళిపోతుండగా నాకు వొళ్ళుమండి బాబాయ్ అన్నాను సీరియస్‌గా. ఒచ్చేడు. ఉతకడమైతే పూర్తిచేసేవుగానీ, ఇస్త్రీ మాటేవిటి? అన్నాను. అసలు ఫేక్ట్ ఏవిటో తెలుసుకుని బాబాయి నాముందె ఫెళఫెళా నవ్వేసేడు. భయపడి కళ్ళు విప్పేసు. అప్పట్నుంచీ దడగా వుందండి. ఈ పరీక్షలో నేను తప్పి కూచుంటే బాబాయి ఉతకడంతోపాటు మానాన్నారికో ఉత్తరం రాసి ఆయన్నిగూడా ఉతికించి పారేస్తాడుగదా ఎలా చచ్చేది?

సత్య: సుబ్బరావ్?

సుబ్బా: ఏంబావా?


సత్య: నీకు వేరే పనులేం లేవా?

సుబ్బా: పనులంటాడేవిటండీ? ఇవన్నీ పనులు గావు. పరీక్షలయిపోడమే ఒకపని. అక్కడ్నుంచిబాబాయి ఉపన్యాసాలు వినడం, భేష్ బాగున్నాయని ఎంకరేజ్ చేయడం, పెద్దల్తో ఖబుర్లు చెప్పడం మీలాటి ఫ్రండ్స్‌తో బాతాఖాని వేయడం ఇవన్నీ పనులుగావు. ఈపనుల్తో ఛస్తున్నాను బావా!

సత్య: (వెళ్ళిపోయేందుకు సిద్ధపడి అన్నాడు) వెళ్ళొస్తా పాణీ!

చక్ర: మళ్ళా ఎప్పుడొస్తావు?

సత్య: ఇంతలో రాను.



1968—69 లో మీ అదృష్టము
మీరు ఒక పోస్టు కార్డుపై ఏదో పుష్పము పేరున్నైనా వ్రాసి, మీ అడ్రసు తెలుపండి. మేము మీకు తారీఖు వరకు సంవత్సరంలో జరుగు ముఖ్య సంఘటనలు అతూ వ్యాపారంలో లాభ నష్టాలు, కోర్టు, సుఖ ప్రమోషన్ ప్రయాణములు, పిల్లల జననం, వివాహ, సంబంధం తో ... మరియు ఇతర విషయాలు ... చేసుకొను విధానములు రు. 1-25 లకే పంపెదము. పోస్టేజి ...



PT. DEV DUTT SHASTRI
RAJ JYOTSHI (MAP)
P. B. 36. JULLUNDUR CITY.








ఉచితము! ఉచితము!!

# తెల్లమచ్చలు

మా ప్రఖ్యాతివహించిన 'దాగ్ సాఫ్' ప్రత్యేక ఔషధము తెల్లమచ్చలను సులభముగా పోగొట్టుటలో 1925 సం. నుండి ప్రఖ్యాతి వహించి యున్నది. నాలుగురోజులు వాడినంతనే మచ్చల తెలుపుదనం, కొన్నిరోజుల్లోనే సమూలంగా నాశనం చేయు శక్తి గలది. ఉచితంగ ఒక పాకెట్ మందు ఇవ్వబడును. నకిలీ చూచి మోసపోకండి.

Western India Co. (V. N.)
P. O. Katri Sarai (Gaya)


# ఆశ్రయం

చక్ర: వొచ్చినప్పుడు మాత్రం కనిపించాడు.

సత్య: నువ్వు మీ వూరెళ్ళావా?

చక్ర: వెళ్ళాను. ఇక్కడ కొన్ని పనులు మిగిలి పోయేయి.

సత్య: రైట్. గుడ్‌లక్. వొస్తాను. వుంటాను సుబ్బారావ్.

సుబ్బు: వెళ్ళిరా బాబా!

(సత్యం వెళ్ళిపోయింతర్వాత, చక్రపాణి సిగరెట్టు ముట్టించేడు. అతను సుబ్బారావుని అడిగేడు.)

చక్ర: మీకు రామదాసు కనిపించేడని చెప్పేరు?

సుబ్బా: అవునండి. ఆ బయట, మీగదిదగ్గర అల్లాడి పోతూ తిరుగుతున్నాడు. చేతిలో సంచీ, భుజమ్మీద కెమేరాను. పలుకరిద్దామనుకున్నానుగాని బస్సుఛార్జీ అడుగుతాడేమోనని నోరు విప్పలేదు.

చక్ర: బస్సుఛార్జీనా?

సుబ్బా: జోకండి! బాబు! ఈమాత్రం జోక్‌కే అదిరి పడతారేం! మాబాబాయి జోకులెప్పుడైనా విన్నారా మరి?

చక్ర: విన్నాను.

సుబ్బా: ఏం విన్నారు, అద్దె జోకులా? అవి కావండి బాబు! ఎన్నికలొస్తున్నాయిగా — జోకుమీద జోకుతో ఉదరగొడుతున్నాడు. అదిగో. రామదాసుగారే వొచ్చేరు.

చక్ర: ఫర్లేదు. రా. సుబ్బారావుగారొక్కరే వున్నారు.

(దాసు లోపలికొచ్చేడు. అతని దగ్గిర కెమేరా ఒక్కటే వుంది.)

దాసు: సుబ్బారావుని చూస్తూ — నవ్వి అన్నాడు. గుడ్‌మార్నింగ్.

సుబ్బా: సంచీ ఏది గురూగారూ!

దాసు: మీరు చూసేరా?

సుబ్బా: సంచిచూసేను. సరుకుచూళ్లేదు. ఏవిటోఅది

దాసు: బీరకాయలు.

సుబ్బా: జోకేనా?

చక్ర: నెంబర్ వన్ జోక్. ఎక్కడపెట్టేవు?

దాసు: సీగుమ్మం దగ్గిర.

చక్ర: ఒక్కక్షణం సుబ్బారావుగారూ! సంచీలోపల పెట్టి వొస్తాను.

(చక్రపాణి వెళ్ళేడు.)

సుబ్బా: కెమేరాతో వొచ్చేరు!

దాసు: మంగినపూడి పిక్నిక్ వుంది.

సుబ్బా: పిక్నిక్ అంటున్నారు. కొంపదీసి పరీక్షలు బాగిరాసేరా?

దాసు: మనం రాసేదేవిటండి. బోడిరాయడం.

సుబ్బా: అంటే?

దాసు: పరీక్షలకోసం మనం చదవం. మనముందూ వెనకవాళ్లని చదవండిరా గాడిదల్లారా అని ఎంకరేజ్ చేస్తాం. వాళ్లు చదివి బ్రహ్మాండంగా రాస్తుంటే, మనం కాపీ కొడతాం.

సుబ్బా: చెప్పేరుకాదె? కాపీకొట్టేరా? దర్జాగా కొట్టేరా? ఎవరూ చూళ్ళే?

దాసు: కాపీ కొట్టడం ఆర్టు. అది అందరి బాబాకాదు.

సుబ్బా: మా బాబాయి ఉపన్యాసం గూడా ఆర్టే. ఎలక్షన్లో నించోడం గూడా ఒక ఆర్టు. బాబాయి లాటి వాళ్ళు చేప్పేస మహా గొప్ప ఆర్టు. ఎన్ని ఆర్టులండి బాబూ! అవును రామదాసుగారూ-- తమరెవర్నైనా ప్రేమించడమనే ఆర్టు చేసేరా?

దాసు: మన కాలేజీలో శాంత వుంది చూసేరూ. ఆ అమ్మాయి న్నేను ప్రేమించేను. ఈ రహస్యం ఎవర్తోనూ చెప్పకండి. దుర్గాలో సీన్ కెనరీ సినిమా కెడదామని— శాంతా సినిమా కొస్తావా అన్నాను. ఆ మాటతో శాంతకి వళ్ళు మండి పోయిందేమో, కళ్ళెర్రచేసి నా వేపు చూసి రెండే రెండు ముక్కలంది. నీకు అక్కా చెల్లెళ్ళు లేరా అని.

సుబ్బా: అప్పుడు మీరే మన్నారు.

దాసు: చెల్లి సినిమా కొస్తావా అన్నాను.

సుబ్బా: అబ్బ...... అదర గొట్టేరండి.

దాసు: అదిగో చక్రపాణి గా వొస్తున్నట్టుంది. మరి మాటాడకండి.

(చక్రపాణి వచ్చి దాసుతో అన్నాడు)

చక్ర: మూడేనా దొరికాయి?

దాసు: అవును.

సుబ్బా: ఏవిటిసార్?

దాసు: బీరకాయలు.

సుబ్బా: అబ్బబ్బ మళ్ళా జోకేనా? చంపవతల పారేస్తున్నారు సార్!

(ఫోన్ మోగడంతో సుబ్బారావు పరుగెత్తుకుంటూ వెళ్ళి ఫోన్ తీసేడు)

సుబ్బా: హల్లో..... బాబాయా?..... చౌదరిగారికి విషయం చెప్పేను.. ఎక్కడికీ.... ఫాన్సీసెంటరుకా? ఇప్పుడే వెళ్ళాలా? అలాగే.... అలాగే బాబాయ్.. . అన్నట్టు చక్రపాణిగారు నీకోసం ఎదురు చూస్తున్నారు. అరగంటలో వస్తావా? అలాగే..... ఇదుగో ఇప్పుడే వెడుతున్నాను.
(ఫోన్ పెట్టేసేడు) ఒచ్చిందిసార్ పిలుపు. రాత్రికి ఈ ఇంట్లో గొప్పడిన్నరుందిట. మన దుంప తెగిపోయిందన్న మాటే. వస్తానండి.

(సుబ్బారావు విసురుగా వెళ్ళిపోయేడు.)

చక్ర: ఆరు తెస్తావనుకున్నాను. వెధవా! మూడు తెచ్చి మొహాన్న కొట్టేవు.

దాసు: అక్కడికి సంతోషించు. ఏవిటోరా చక్రం! మనం వెధవలైపోతున్నామేమో! పైగా— ఎవడో తల మాసిన వెధవ నన్ను బ్లాక్‌మెయిల్ చేస్తున్నాడు. 'తాగి తిరుగుతున్నట్టు తెలిసింది. వీలు చూచుకుని డొక్క చింపుతానని' మా నాన్న ఉత్తరం రాసేడు.

చక్ర: లయితే ఏమిటంటావ్? ఇక తాగవా?

దాసు: అదేంమాటలే? కాని, ఇవాళ సత్యంగాడు నన్ను చూచి అనుమానించేడేమోనని దిగులుగా వుంది. మంచి వెధవలకి మనం మంచిగానే కనిపించాలిగదా!

చక్ర: ఎవడూ చూళ్ళేదు. నువ్వేం బంగారు పడొద్దు.

దాసు: సత్యం గాడింకా పూరెళ్ళ లేదేంరా?

చక్ర: వాడికి సీత మీద జాలి గూడా పుంగిట.

దాసు: నిజమేనేమో.

చక్ర: ఒక గుడ్డి దాని ప్రేమ కావాలనే సత్యం గాడు ఫూల్ నెంబరు వన్. కేవలం ప్రేమతో ఎన్నాళ్ళు బ్రతుకుతార్రా మనుషులు? మనం అలాకాదే?

దాసు: ఏమోరా బాబూ! నీ ప్లానన్నీ దారుణంగా వున్నాయి. నువ్వు చేస్తుంది మహా పాపంరా. నువ్వూ నేను తాగుదాం. ఇష్టమొచ్చినట్టు తిరుగుదాం. దానివల్ల మనిద్దరం మన్నైనా ఫర్లేదు. కానొరేయ్, ఒక అనాయకురాలి, ఒక గుడ్డి పిల్లని అన్యాయం చేస్తే పుట్టగతులుండవేమోరా?

చక్ర: రాస్కెల్. నీతులు చెప్పడం నీ ఒంటికి మంచిది కాదు.

దాసు: నిలువునా ముంచేవు. ఇంకా వాళ్ళేమిటి? మంచేమిటి? నీ బాగుకోసం, నీ సుఖం కోసం ఎంత మందిని వుసురు పెడుతున్నావో తెలుసా?

చక్ర: ఎంత మందైనా సరె. నేను లెఖ్ఖచెయ్యను. నా సుఖానికి అడ్డొచ్చే మనిషెవడైనా సరే మసి. సత్యంగాడు సీత పాటనీ, సీత మనసుని మెచ్చుకుంటున్నట్టే నేను చెన్నకేశవులి డబ్బునీ, హంగునీ లైక్ చేస్తున్నాను. చెన్నకేవులు ఇవాళ ఫస్టుక్లాసు ప్రయాణీకుడు. మనం థర్డ్‌క్లాసు జనతాగాళ్ళం. రేపు చెన్నకేశవులు విమానం ఎక్కే మాట నిజం. ఆ జాతకం నాకు తెలుసు. అతను విమానం ఎక్కింతర్వాత మనం ఫస్టుక్లాసు ప్రయాణికులమైపోతాం. చెన్నకేశవులు ఎదుగుతున్నవాడు— రూల్ ప్రకారం మనం ఎదిగిపోతాం. అతన్ని ఆశ్రయించాలనుకుంటే, సీతని ఉపయోగించుకోవాలి. ఒరేయ్ రాందాసూ! ఇవాల్టితో నీతి పాఠాలు అవతల పెట్టు. నీ మనసులో బతుకుతున్న 'మంచి బాలుడి' గొంతు కోసి పారేయ్. మనం మనుషులంరా సన్నాసీ! మనిషెప్పుడూ బాగుపడాలనే సూత్రాన్ని పట్టుకు వేళ్ళాడాలి. సత్యంగాడు ఇంతలో రాడు. వాడొచ్చేరోజుకి నేను చెన్నకేశవులి అల్లుడ్నై పోవాలి.

దాసు: నా కేదిటో భయంగా వుందిరా.

చక్ర: రాందాసూ! ఇన్నేళ్ళు నా పక్కన తిరిగేవు. నా మనసేమిటో నా కంటే గూడా బాగా అర్థం చేసుకున్న వాడివి— ఇవా ళెందుకురా భయపడతావ్?

దాసు: రాబందు నీకు తెలుస్రా చక్రం?

చక్ర: నోరుమూయ్. కాగితం కలం పుచ్చుకో.

దాసు: మళ్ళా ఉత్తర మేదైనా రాయాలా?

చక్ర: అవునేం?

దాసు: నే నింక రాయలేను.

చక్ర: ఇది ఆఖరి ఉత్తరం. రెండు ఉత్తరాలు నీ చేత రాయించి, మూడో ఉత్తరం నేను రాసుకుంటే తేడాని సులువుగా కనిపెట్టగలడు ముసలాడు.

దాసు: ఇదివరకు రాసినవి చాల్లేరా. నన్ను చంపకు.

చక్ర: ఫూల్. ఎందుకురా ఇంత మంచి వెధవైపోతున్నావు! కొంచెం తాగుతావా?

దాసు: సమాధాన పడ్డాడు నీ గదికి వెళ్ళి రాయొచ్చుగా.

చక్ర: టైంలేదు. ఇక్కడే రాయి. ఇదిగో నోట్సు. ఒక కాగితం చించుకో. మిగిలిన ఖర్మకాండ మొత్తం ఇక్కడే జరగాలి. వ్రాయి.

(దాసు, నోట్సులో కాగితం చించి రాసేందుకు సిద్ధపడ్డాడు. చక్రపాణి చాలా మెత్తగా నవ్వేసి అన్నాడు)

చక్ర: ఎంత మంచివాడివిరా ఫ్రండూ! వ్రాయి. డియర్ చక్రపాణీ, నా మాట వినలేదు. ఖర్మ అనుభవించు. ఇవాళే మీ అన్నయ్యకీ ఉత్తరం రాస్తున్నాను. ఆస్తిలో పంపకమే కాదు— మీ అన్నయ్యకి శాశ్వతంగా దూరమైపోతావు.

దాసు: రాస్తూ ఆగి అన్నాడు) నిజం చెప్పరా? నీ కెంత ఆస్తి వుంది.

చక్ర: మధ్యలో నస పెట్టకు. కానివ్వు. అంత మంచి వాడినీ వదులుకున్న తర్వాత ఆస్తి పంపకం నిన్ను ఉద్ధరించదు. జాగ్రత్త. నీ శ్రేయోభిలాషి. చాలు.

దాసు: (పూర్తి చేసేడు) ఎప్పుడు పోస్ట్ చేయమంటావ్?

చక్ర: ఇదిపోస్ట్ చేయనవసరంలేదు. ఉదయం లేస్తూనే నాగదిలో పడివుందీ ఉత్తరం. (రామదాసు రాసిన ఉత్తరాన్ని పుచ్చుకుని జేబులో పెట్టుకున్నాడు.) కెమేరాతో రెడీగావుండు. సీతని పిలుస్తాను. బ్యూటీఫుల్ స్నాప్ ఒక్కటి.

దాసు: నీగదిలో తీయమన్నావుగదూ.

చక్ర: వొద్దు. ఇక్కడే.

దాసు: ఒకటి గమనించేవోలేదో. సీత గుడ్డిదిరా.దొంగ ఫోటోలు చెల్లవు.

చక్ర: ఫోటో ముఖ్యం. కథ అడ్డం తిరక్కపోతే, ఆ ఫోటోతోపనే వుండదు.

దాసు: ఎందుచేతో నువ్వు ఇవాళ చాలా ఆవేశంగా వున్నావు. అన్నీ ఇవాళేనా, ఈ ఇంట్లోనేనా?

చక్ర: అవును అన్నీ ఇక్కడే, ఇవాళే! ప్లాన్‌కొంచెం మారింది. నాగది ఈ ప్లానులోరాదు. సత్యంగాడి వరసేం బాగోలేదు. వాడు నాభాగ్యాన్ని తన్నుకుపోతే నేను సహించలేను. వాయిదాలు వేయడమో ఇష్టంలేదు. ఇంకేం చెప్పను. చెన్నకేశవులొచ్చే వేళయింది. ఎన్నో నెలల నాప్లాన్‌కి రోజా పతాక సన్నివేశం. అడ్డుచెప్పకు దాసూ! సీతని పిలుస్తానుండు. (వెళ్ళబోయేడు)


దాసు: (ఖంగారుగా పిలిచేడు) చక్రం! (చక్రపాణి ఆగిపోయేడు) అసలిదంతా ఎందుకుగాని నన్నొదిలిపెట్టరాబాబూ! నేను ఫోటో తీయలేను.

చక్ర: చంపుతాను. నాకు వూరికే సేవలు చేస్తున్నావు ట్రూ ఫూల్! నిన్ను మేపుతున్నా(నా! నీ జన్మలో రుచిచూడని బ్రాందీ విస్కీలిస్తున్నాను. సినిమాలకి డబ్బులిస్తున్నాను. నాకేమేలు చేసిపెడితే రేపు నిన్ను అందలం ఎక్కించబోతున్నాను. అండర్ స్టాండ్.

దాసు: (ఒక్కకోపంతో వొణికిపోయేడు) చాలాదారుణంగా అన్నావురా చక్రం. నన్ను అవమానిస్తున్నావుగదూ. రైట్. నేను నీకు తొత్తుని గానురా. నువ్వు చెప్పినట్టు చస్తేచెయ్యనింక. బై.

(రామదాసు విసురుగా వెళ్ళబోయేడుగాని చక్రపాణి అతన్ని చేతోపట్టుకు ఆపిఅన్నాడు).

చక్ర: లాభంలేదురాదాసూ! నువ్వు నన్నొదిలిఎక్కడికీ వెళ్ళలేవు. నాప్లాన్‌లో నువ్వు చాలావరకు కమిట్ అయ్యేవు. దొంగఉత్తరాలురాసి ఫోర్ ట్వంటీ గాడివైపోయేవు. నేను సులువుగా తప్పుకోగల్ర్నా. నీకా తెలివితేటలు దేవుడిచ్చేడు గాదు. ఇవాళ నిన్ను మాటలో అవమానించానేమో. నన్ను ధిక్కరిస్తే రేపు నీబతుకు—దాసొరేయ్—నామాటకి యస్సను. దాసోహమను.



క్విక్. వన్. టూ.

దాసు: త్రీ అపకురా రవుడీ రాస్కెల్, గూండా, ఇడియట్.

చక్ర: ప్రైవేట్ చివర్రోజిది. కౌన్సిలర్ గారి అల్లుడ్ని. గీతబాగుంటే మినిస్టర్నై పోగలడు మాష్. అంత అమర్యాదగా మాటాడకు.

దాసు: పిల్లంతా మంత్రులైతే, ఆ మంత్రులకి నీలాటి వెధవలు అల్లుళ్లైతే, దేశం గతి చెప్పా లింక. కానివ్వు చక్రం. నేను బఫూన్ని. సత్రకాయిని. నీ యిష్టం. సీతని పిలిచి. పాపం కట్టుకో.

చక్ర: (నవ్వేడు మెల్లిగా) కాసబియాంకా కథ తెలుసురా నీకు?

దాసు: ఇప్పుడు వాడెందుకులే. వెధవ పనులకి వాడి బాబున్నేను.

చక్ర: అయితేసరే, సీతని పిలుస్తాను. చప్పుడు కాకుండా ఫొటో తీసెయ్. ఫోజు నేనే సెట్ చేసుకుంటాను. ఓ. కే.?

దాసు: వెళ్లింక.

(రామదాసు దొడ్డి గుమ్మం దగ్గర దొంగలా నక్కి కెమేరాని తెరిచేడు. చక్రపాణి దొడ్లోకి వెళ్లి పూలమొక్కల దగ్గరున్న సీతని పిలుచుకు వచ్చేడు.)

చక్ర: సీతొచ్చిందోయ్ సత్యం!... సత్యం!.... అరె, ఇంతలోనే ఎక్కడికి వెళ్లినట్టు చెప్మా?

సీత: నాన్న వచ్చే వేళయింది.

చక్ర: మీరిక్కడే కూచోండి. బయటికి వెళ్లేడేమో పిలుచుకు వస్తాను.

(సీత కుర్చీలో కూర్చుంది. చక్రపాణి బయటకు వెళ్లినట్టు వెళ్లి మళ్లా వెంటనే అడుగులో అడుగు వేసి సీత వెనక్కి వచ్చి నించున్నాడు. సరిగ్గా ఆ వేళకి రామదాసు కెమేరాతో ముందుకు వచ్చేడు. చక్రపాణి సైగ చేసేడు. చక్రపాణి సీత పక్కన నించుని, తలని సీతమీదికి వంచినవ్వబోయే ప్రయత్నం చేయగా— రామ

# ఆశ్రయం

దాసు అక్కడున్న కుర్చీని తన్నడంతో నిశ్శబ్దం ఛిన్నాభిన్నమయ్యింది. చక్రపాణి మెల్లిగా బయటకి తప్పుకున్నాడు. సీత ఉలిక్కిపడి లేచి నించుని అడిగింది.

సీత: ఎవరది? ఎవరు? సత్యం?

రామ: సత్యం కాదండి. నేను. నేను.

సీత: నేనంటే? ఎవరు? చక్రపాణిగారూ!

చక్రపాణి అప్పుడే బయట నుంచి వచ్చినట్టు నటించేడు.)

చక్ర: నువ్వట్రా? ఎంతసేపయింది వచ్చి?

దాసు: ఇప్పుడే. నువ్వు గదిలో లేకపోతే, ఇక్కడి కొచ్చేవేమోనని—

చక్ర: నీకు సత్యం కనిపించలే?....

దాసు: సత్యమేనా? కనిపించేడు. నోటికి చేయి అడ్డం పెట్టుకుని ఎక్కడికో తూలుకుంటూ పోతున్నాడు. తాగేడేమో.

సీత: తాగేడా.....సత్యం తాగేడా?

చక్ర: క్షమించండి సీతాదేవి! సత్యం ఇవాళేందుకో ఖంగారులో వున్నాడు.

(సీత తోటలోకి వెళ్లబోతుండగా చక్రపాణి అనునయంగా అన్నాడు.)

చక్ర: ఎంత మంచివాడు ఎంత దిగజారిపోయేడో గదా! మీకు శ్రమ నిచ్చేను. క్షమించండి సీతాదేవి!

(సీత వెళ్లిపోయింది. రెండు క్షణాలు మిత్రులిద్దరూ ఒకరి మొహం ఒకరు చూసుకున్నారు. రామదాసు భయపడుతూనే వున్నాడు.)

చక్ర: ఫూల్!

దాసు: చూసుకోలేదురా. వెధవ ఖంగారు. పాడు కుర్చీ ప్లాన్ని పాడుచేసింది.

చక్ర: కళ్లుంచుకుని నువ్వు గుడ్డి వెధవ్వై పోయేవు. గుడ్డిదేమో, విన్నా, నన్ను మన వితకాన్ని కళ్లారా చూసినట్టు అసహ్యించుకుని వెళ్లిపోయింది.

దాసు: అసహ్యించుకున్నదనే అంటావా?

చక్ర: అలా అనుకోవాల్సిందే మరి. చేసింది చాలక సత్యంగాడు తాగేడని చెప్పేవు. ఆ మాట చస్తే నమ్మదు.

దాసు: ఏం చెప్పాలో తోచలేదురా. అలవాటుపడ్డ ప్రాణివేమో....తాగడం మీదికి మనసుపోయి పెలేసేను. ఒరేయ్ ఇవన్నీ నా మనస్సాక్షిగా చెయ్యాలని చెయ్యలేదురా.

చక్ర: వెళ్లిపో యింక. పోగుమంత్రం తిన్నగా నా గదికి ఒచ్చెయ్.

దాసు: ఎందుకుట?

చక్ర: తాగవుట్రా?

దాసు: తాగన్నా.

చక్ర: తలేసున్నా తిరుగుతోందా? సాయంత్రం ఆరు కొట్టేసరికి నువ్వు నా గదిలో వుంటావ్. ఒక్క నిమిషం దాటినా నే నూరుకోను. గో.

(రామదాసు బయట అడుగుపెట్టి మళ్లా అంతలోనే తిరిగొచ్చేడు.)

దాసు: చెన్నకేశవు లొస్తున్నాడ్రా.

చక్ర: భయపడకు. రైట్. నోటుబుక్ పుచ్చుకో. నువ్వు దానికోసమే ఒచ్చేవు. (ఇల్లంతాచూసి దేవుడి ఫోటో దగ్గిర కెళ్లి బొట్టు పెట్టుకున్నాడు.) ఏవిటోరా దాసూ! నామీద నీకింత గౌరవం వున్నదంటే నేను నమ్మలేకుండా వున్నాను. చేతులెత్తి దేవుడికి నమస్కారం చేస్తే పిచ్చి వెధవలంటున్నారు జనం. సరే. నీ నమ్మకాన్ని పాడు చేయడ మెందుకు.

ఆ వేళకి చెన్నకేశవు లొచ్చేడు.

చక్ర: నమస్కారం సార్! (రామదాసుని చూస్తూ అన్నాడు) వచ్చేటడప్పైనా బుద్ధిగా చదువుకోరా. పాసవుతావు. (రామదాసుకి బొట్టు పెట్టేడు) దేవుణ్ణి మనసులో దాచుకో. బాగుపడతావు. నోట్సు జాగ్రత్త. రేపురా, మిగతా పుస్తకా లిస్తాను. భద్రంగా తిరిగివ్వు. వెళ్లింక.


దాసు: థేంక్స్ పాణీ. నీ మేలు జన్మకిక మరువలేను. ఒస్తారా. ఒస్తానండి.

చెన్న: మంచిది నాయనా!

(రామదాసు వెళ్లిపోయేడు.)

చక్ర: మా క్లాసు కుర్రాళ్లంతా నన్ను మహా భక్తుడిగా జమ కట్టేసేరుసార్! వీడీ సంవత్సరం పరీక్ష తప్పేది ఖాయమట. వచ్చే సంవత్సరమైనా పాసయ్యేందుకు దేవుణ్ణి వాడి తరపున కోరమన్నాడు. నవ్వకండి. నేను మీకోసం, యిక్కడ కూచున్నాను గదా. నా గదికి రారా వెడదామంటే విన్నాడు కాదు. ఇక్కడే, అర్జంటుగా మీ దేవుడికే నా చేత నమస్కారం చేయించేడు. ఏవిటోనండి చాదస్తం.

చెన్న: ఈ దేశం ఇవాళ యిలా యింకా బట్ట కట్టుకుని బతుకుతుందంటే ఏవిటి కారణం! మరేం లేదు. చాలా ఈజీగా చెప్పొచ్చు. నీలాటి బుద్ధిమంతులు చేస్తున్న ఈ పూజలే కారణమని నేనంటాను.



చక్ర: థాంక్స్‌సార్! నా మీద నమ్మి ఆదరించొద్దని మీరే మాట అన్నారే గాని, ఎవరైనా ఇదివింటే మన మొహాల మీద నవ్వేస్తారు.

చిన్న: ఇవాళ నువ్వు ఏం చేసినా తప్పుకింద భావించే ఈ ప్రజావాహినిని నువ్వూ నేనూ క్షమించి వాళ్ళిందే తప్ప ఇతరత్రా ఇంకో మార్గం లేదు. మనిషి చెడిపోడానికి కారణం నేను చెబుతాను విను. దేవుడి మీద వాడికి నమ్మకం పోయింది. దేవుళ్ళంతా చిల్లర రాళ్ళని చెప్పి గోల చేస్తున్నాడు. దేవుణ్ణి లెఖ్కచెయ్యనివాడు దేవుళ్ళాంటి మనుషుల్నేం గౌరవిస్తాడు. అందుచేత మనిషి చెడిపోతున్నాడు.

చక్ర: ఎంత మంచి ముక్క చెప్పారండి. ఈనాడు మీరు నాకు చెన్నకేశవులుగానే కనిపించవచ్చు. కాని సార్, ఈ దేశం మీ రనుకున్నంత అధ్వాన్న స్థితిలో లేదు. మీలాటి మహాశయుల సేవ ఇవాళ దేశం పొందక పోవచ్చు. ఆ రోజు, ఆ అవసరం — ఈ దేశానికి తప్పకుండా వున్నాయి.

చిన్న: (ఉబ్బి పోయేడు) చిన్నవాడివి. దైవభక్తుడివి. నీ మాట నాకు ఆశీస్సు. నిన్న సాయంత్రం చైర్మన్ ఖబురంపేడు. రేపు జరగబోయే జనరల్ ఎలక్షన్లలో అతను నించుంటాడట. నేనేమో సపోర్టు చెయ్యాలిట.

చక్ర: (ఆత్రంగా) అడిగేడు. మీరే మన్నారు?

చిన్న: నువ్వేడు ఏవిటంత ఖంగారుగా అడిగేవు?

చక్ర: ఏం లేదుసార్! రేపు ఎన్నికల్లో మీరే నించోవాలి. మా వాళ్ళందర్తో మీ విషయం చెప్పేను.

చిన్న: నాకు చదువు లేదని చైర్మన్ గోలచేస్తున్నాడు.

చక్ర: చదువా? చదువు గురించి మాటాడేందుకు చైర్మన్ ఎవరండి? ఆయనకి భయపడి నించోడం మానుకుంటున్నారా ఏం?

చిన్న: నేనంత తెలివి తక్కువవాడిని కాదు— మానుకోడానికి.


చక్ర: మీరామాటమీదే నించోండి. నా తరపతి గురించి మీకు చెప్పుకోడం యిష్టంలేదు. మా స్టూడెంట్సందర్నీ కూడదీసుకుని మీకు ప్రచారంచేస్తాం. వీధి వీధినా, గుమ్మం గుమ్మంనా మీ పేరు వెలుస్తుంది. మనిషి నిద్రపోతే వాడి కలలో గూడా మీ ప్రచారం జరిగే ఏర్పాటు నేను చేస్తాను.

చిన్న: (చక్రపాణి చేతులు పుచ్చుకున్నాడు) ఎంత మంచివాడివోయ్ కుర్రాడా! దేశంలో నీలాటి యువకులున్నంత కాలం, నా బోటి మనిషికి భయంలేదు. నీ ఉద్రేకంతో నన్ను ఉక్కిరి బిక్కిరి చేసేవు. నువ్వా ఆ మాటమీదే నిలబడు. మాకు దేశసేవ చేసే అవకాశమే రావాలి గాని, చదువుకోడం ఎంతపని? పదవిలో వున్న అయి. వేళ్ళా చాలవూ? ఇదిగో మన శోభనాద్రి గారితో ఈ విషయమే మాటాడి వస్తున్నా.

చక్ర: అల్లా చెప్పండి. మీరు ఉదయమే ఇల్లు కదలి వెళ్ళిపోయేరని మీ సత్యం ఇక్కడి కొచ్చేడు.


తలనొప్పిగా వుందా?

కాస్పిన్ మీకు వెంటనే ఉపశమనమిస్తుంది



కాస్పిన్

మీకు తలనొప్పిగా వుంటే మీరు దిగాలుగా, చిరాకుగా, పనిమీద శ్రద్ధ లేకుండా వుంటారు. కాస్పిన్ వెంటనే మీ తలనొప్పి, అలసట తొలగిస్తుంది. మీరు ఉత్సాహంగా, పనిచేయ తయారుగా వుండగలరు. ఇది పడిశమునకు, శరీర నొప్పులకు, పంటి నొప్పికి, చలిజ్వరానికి చాలా మంచిది. కాస్పిన్ మీ వద్ద ఎప్పుడూ వుంచుకొనండి.

బెంగాల్ కెమికల్

కలకత్తా * బొంబాయి * కాన్పూరు * ఢిల్లీ



## రచయితలకు సూచన

### కథలు, వ్యాసాలు

ప్రచురణకి స్వీకరించబడని తమ వ్రాతప్రతులని తిప్పిపంపగోరే రచయితలు వ్రాతప్రతులతోబాటే తగుమాత్రం తపాలాబిళ్లలు అతికించిన, స్వంత చిరునామాగల కవరు కూడా పంపాలి. స్టాంపులు మాత్రం పంపరాదు. స్టాంపులు మాత్రం పంపించినట్లయితే వ్రాతప్రతులు తిప్పిపంపబడవు. వ్రాతప్రతులతో గాక విడిగా స్వంత చిరునామా, తగుమాత్రం పోస్టేజీగల కవర్లు పంపినా వ్రాతప్రతులు తిప్పిపంపబడవు.

ప్రచురణకి స్వీకరించబడని వ్రాతప్రతుల విషయంలో ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.

### నవలలు

ప్రచురణకి స్వీకరించబడని నవలల వ్రాతప్రతులు మేమే తిప్పి పంపిస్తాము. వ్రాతప్రతులతో స్వంత చిరునామాగల, తగుమాత్రం పోస్టేజి అతికించిన కవర్లు పంపనవసరం లేదు. 100 అరఠావు పేజీల పైన ఉన్న వ్రాతప్రతులే నవలలకింద పరిగణింప బడుతాయి.

### కార్టూన్లు

ప్రచురణకి స్వీకరించబడని కార్టూన్లు తిప్పి పంపగోరేవారు కార్టూన్లతో స్వంత చిరునామాగల, తగుమాత్రం పోస్టేజి అతికించిన కవర్లు జతపరచి పంపాలి. స్టాంపులు మాత్రం పంపరాదు.

షరా: వ్రాతప్రతులనీ, కార్టూన్లనీ వీలయినంత భద్రంగా తిప్పిపంపే ప్రయత్నాలు చేస్తాము కాని, వాటి విషయములో ఎటువంటి బాధ్యతనీ స్వీకరించలేము. ఈ షరతుని గమనించి రచయితలు తమ రచనలు, కార్టూన్లు పంపగలరు.

సంపాదకుడు
ఆంధ్రసచిత్రవారపత్రిక

## ఆశ్రయం

అప్పుడే వెళ్లిపోయేడు.

చెన్న: సత్యమా? సత్యం వచ్చేడా?

చక్ర: వచ్చేడు. వచ్చి.... నా చేత....

చెన్న: ఊ....నీచేత? చెప్పు. తర్వాత చెప్పవయ్యా!

చక్ర: ఏవిటోసార్! మీరంటే నా కెంత గౌరవమో సత్య మంటే అంత ప్రాణం. ఇన్నేళ్ళుగా కలిసి చదువుకుంటూన్న వాళ్లమాయె. అతన్నాకు సేనతనికి సాయపడకపోతే ఎల్లా చెప్పండి? ఒక్కసారి సీతగార్ని పిలుచుకొస్తావా పోతే అన్నాడు.

చెన్న: పారిపో.... ఇంటి కొచ్చింది చాలక. సీతని పిలవ మన్నాడు. నువ్వు పిలిచేవా?

చక్ర: .. .. ..

చెన్న: పిలిచేవా అంటున్నాను.

చక్ర: (వినయంగా అన్నాడు) నేను అబద్ధం అంత తొందరగా చెప్పలేను.

చెన్న: పిలిచేవా అంటున్నాను.

చక్ర: (భయంగా అన్నాడు) పిలిచేనండి.

చెన్న: సీత వచ్చిందా?

చక్ర: (తలూపేడు)

చెన్న: తర్వాత ఏమైయ్యింది?

చక్ర: సత్యం పారిపోయేడు.

చెన్న: సీత కూడా పారిపోయిందా?

చక్ర: ఇంట్లోకి వెళ్లిపోయింది. అతనెందుకు పారిపోయేడో తెలీడం లేదు. ఇవాళ ఉదయం నాకు మరో ఉత్తరం వచ్చింది.

చెన్న: మళ్లా ఆకాశరామన్నేనా?

(చక్రపాణి తలూపి ఉత్తర మిచ్చేడు. చెన్న కేశవులు ఆ ఉత్తరం చదివి అన్నాడు)

చెన్న: ఎవడీ ఆకాశరామన్నగాడు? వెధవ కనిపిస్తే కాల్చి పారేద్దును.

చక్ర: ఈ ఉత్తరం ఉదయమే చూచుకున్నాను. రాత్రి సత్యం నా గది కొచ్చి వెళ్లేడు.

చెన్న: ఇంకేం? ఈ అడంగి పనులు వాడే చేసి వుంటాడు. అవునయ్యా! వాడితో ఒక్క ముక్క అనేయరాదూ?

చక్ర: ఏమని?

చెన్న: సీతని నువ్వు పెళ్లి చేసుకోబోతున్నానని.

చక్ర: సార్!

చెన్న: ఏం? నేన్నిజమే చెబుతున్నాను. ఆ మాట వాడితో చెప్పేయమంటున్నాను.

చక్ర: .. .. ..

చెన్న: ఏవిటి సంశయిస్తున్నావు?

చక్ర: అతన్నాకు ప్రాణ మిత్రుడు.

చెన్న: నాకు మేనల్లుడు గూడాను. అవుతే ఏం జరిగిం దిప్పుడు?

చక్ర: (కాసేపు మవునంగా వుండి అన్నాడు) సత్యం సంగతి నాకు తెలుసు. అతను చాలా మంచివాడు. ఈ ఉత్తరాలు అతను రాయడం లేదు గాని, అతను ఎవరిచేతనో రాయిస్తున్నాడు. అతనెందు కింత దారుణంగా మారిపోయేడో అర్థం గావడం లేదు. ఎటుబడి నన్ను అన్ని విషయాలూ అడగొచ్చు. అయినా అడగడం లేదు. అతనడగందే చెప్పడం నా కిష్టంలేదు. కానివ్వండి. ఏం జరగనున్నదో అదే జరుగుతుంది.

చెన్న: ఇంకా ఏవిటి జరిగేది? నువ్విందాకటి మాట మీదే వించో. నీ స్నేహితు లందర్నీ కూడదీసుకుని రేపు ఎన్నికల్లో నా తరపున పని చేయించు అది చాలు. సీతకీ నీకూ పెళ్లి నేను చేస్తాను. ఈ పెళ్లికి అడ్డుపడే వెధవల్ని అక్కడికక్కడే కాల్చి పారేస్తాను.

చక్ర: సార్!

చెన్న: సార్ అనొద్దు. మావగారూ అను. నీ మాట మీద నువ్వు, నా మాటమీద నేను నించుందాం.

చక్ర: (తటదించుకుని అన్నాడు) ఇక్కడే మీకో మాట చెప్పాలి. ఎన్నికల్లో మీకు ప్రచారం చేయబోయేది సీతగారి కోసం కాదు.

చెన్న: తెలుసు నాకు. ఈ మాటు సత్యంగాడొస్తే ఖబురు పెట్టు— వెధవని పట్టుకుని వళ్లు రాల గొడతాను.

చక్ర: దయచేసి మీరా ప్రయత్నాలేవీ చేయకండి. అతన్నాకు మిత్రుడు. తెలిసో, తెలికో నా మీద పగబట్టేడు. ఇది మా ఇద్దరికీ సంబంధించిన విషయం. దాన్లో మీరు కలుగ జేసుకోడం నా కిష్టం లేదు. నా మీదొట్టువేసి చెప్పండి. సత్యం మీ కెప్పుడు కనుపించినా, మీరతన్ని ఏమీ అనరనీ, అసలు అతన్ని పట్టించుకోరనీ'ను.

చెన్న: (ఆశ్చర్యపోయేడు)

చక్ర: మాటివ్వండి సార్! సత్యం నాకు ప్రాణ మిత్రుడు. అతన్ని పట్టుకు అవమానిస్తే, నన్నూ అవమానించినట్టే అవుతుంది.

చెన్న: ఎంత మంచివాడివోయ్ చక్రపాణీ! సరే అలాగే కానివ్వు.

చక్ర: థేంక్స్. వస్తానుసార్ (రెండడుగులు వేసి— వెనక్కొచ్చేడు) నా గదికి అద్దె ఇయ్యాదామనే వచ్చేను. ఆ విషయం మరిచిపోయి ఏవేవిటో చెప్పి వెళ్ళబోతున్నాను. క్షమించండి. (జేబులోంచి ముప్ఫై రూపాయలు తీసేడు) ఇది వచ్చేనెల అద్దె. ఆ నెలంతా నేనిక్కడే వుండి, మీ ప్రచారం సాగిస్తాను. పుచ్చుకోండి.

చెన్న: పుచ్చుకుని— అలా చూస్తూ నించుండి పోయేడు

చక్ర: వస్తానండి. సెలవు.

(చక్రపాణి గది దాటుతూండగా తెర.)

(ఇంకా వుంది)

# ఆశ్రయం

నాటకం



ఆదివిష్ణు

(గత సంచిక తరువాయి,

రెండవ భాగం

(ఇది రెండేళ్ళ తర్వాత జరిగిన కథ. అదే మేడ. అలంకరణలో హోదా పెరిగింది. చెన్నకేశవులుమంత్రి అయ్యేడు. ఆ మేడలో చక్రపాణి సోఫాలో కాళ్ళు చాపి ఫోనులో ఎవర్నో 'వింటున్నాడు'. వెనుక గదిలో సీత పాడుకోడం మూలంగా స్పష్టంగా విన లేకపోతున్నాడు. విసుగ్గా గదిలోకి తొంగిచూచేడు.)

నీ రూపులో చూపు
ఆ చూపులో తూపు
నాటుకొనె నీ వేళ
నవనీత హృదయాల ||వచ్చి||

చక్ర: (ఫోను మౌత్‌పీస్ మీద చేతినుంచి గట్టిగా అరిచేడు) నాన్‌సెన్స్! ఏవిటా పాటకచేరి! కాసేపు నోరుమూసుకో. పెద్ద మనుషులో మాటాడుతున్నాను. (పాటఆగిపోయింది.) ఏంసార్! ఏవిటంటారు?.... పాటా? అవునండి మా ఆవిడే! చక్కగా పాడుతుందిలేండి. ఐ జస్ట్ లైక్ హర్ సాంగ్స్..... మీకూ బాగుందా?.. తేంక్యూ.. అదిసరే.... ఇక చెప్పండి..... మీ పర్మిట్‌కి ఒచ్చిన బెంగేమీ లేదు. కాకపోతే, మావయ్యకొంచెం బిజీగా వున్నాడు. ఇవాళరావాలి. రాగానే నేను అన్ని సంగతులూ మాటాడుతాను. రైట్....(ఫోన్ పెట్టేడు) రాస్కెల్! పాట బాగుందిట. పాట. (లేచి నించుని సూటు సర్దుకున్నాడు.) ఈగుడ్డి మొహం చూసేడుకాడు, నా మొహమ్మీదనే ఏడ్చి వెళ్ళిపోగలడు. వెధవటేస్టూ వీడూను. సీతా!

( సీత ఒచ్చింది )

చక్ర: ఏవిటి విశేషం? ఉదయమే పాటందుకున్నావు?

సీత: పాట పాడేందుకిక్కడా నాకిక్కడ అధికారం లేదా?

చక్ర: నోర్మూయ్, నాకెదురు చెప్పడం గూడాను.

సీత: సాధారణంగా నేను నోరుమూసుకునే వుంటున్నాను. ఎప్పుడో గాని గొంతుపలకదు. అప్పుడు క్షమించండి. పాడుకోడం మానుకోలేను.

చక్ర: పాడొద్దని ఎవడన్నాడు? పాడుకోవోయ్. నిక్షేపంగా పాడుకో. అవుతే, నీ పాట మూలంగా ఇక్కడ నా పనులు చెడిపోకూడదంటాను. ఈ ఇంటో ఫోనున్న సంగతి మరిచిపోతే ఎలా? నేను చాలా అర్జంటు విషయాలు, గొప్పవిషయాలు ఎందరెందరితోనో మాటాడవలసి వుంటుంది. నా అవసరం ఎంతో మంది పెద్దలకి కావల్సి వుంటుంది. కొందరు స్వయంగా కలుసుకుని మాటాడుతారు. కొందరేమో ఫోనెత్తిపిలుస్తారు. ఫోన్‌లకి గొంతు చించుకువలసిన అవసరం నాకేంలేదు. కనీసం ఆ సమయాల్లోనైనా నీ గొంతు నొక్కి కూచుంటే, నా గొంతుకి శ్రమ తప్పుతుంది అని చెబుతున్నాను. అర్థమవుతుందా ?

సీత: (మెల్లిగా నవ్వి అన్నది) మీ దయవల్ల నా చెవులింకా పని చేస్తూనే వున్నాయి.

చక్ర: (హేళనగా అన్నాడు) ఆహా.... అల్లాగా. మరి ఎవడి దయవల్ల ఆకళ్ళు పనిచెయ్యడం మానుకున్నాయో చెప్పగలవా సీతా!

సీత: అది నా ఖర్మ. కాని పాణిగారూ! నేను అంధురాలినైనా, ఈ చీకటిలోనే నాకోసం వో సుందర దృశ్యాన్ని ఎన్నో ఏళ్ళ కృషితో కట్టుకుని, దాన్నిచూస్తో మురిసిపోతున్నాను. అప్పుడు నా ఆవేశం పాటగానూ, నా ఆనందం లయగానూ మారి నన్ను ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. అస్తమానం నాకా దృశ్యం కనిపించదు. అస్తమానం నేను పాడుకోలేను. దేవుడనుగ్రహించిన క్షణాన్ని వరప్రసాదంగా భావించి పరవశిస్తాను. సరిగ్గా— సరిగ్గా అప్పుడే మీరు నా నోరుమూయించే అధికారాన్ని నాకు గుర్తు చేస్తున్నారు.

చక్ర: భేష్.... అయితే ఒక పని చేద్దాం. దేవుణ్ణి పిలిపించి ఎగ్రిమెంటు రాసుకుందాం. 'రేయ్ దేవుడూ! నువ్వు వేళాపాళా లేకుండా మా దంపతులమధ్య కలతలు పెట్టకు. నేను బిజీగా వున్నప్పుడు మా శ్రీమతికి 'అద్భుతక్షణాన్ని' ప్రసాదించి నన్ను చీకాకుపరిస్తే మర్యాదదక్కదు గనక —నేనింట్లో లేనప్పుడు మాత్రమే సీత పాటని పర్మిట్ చేయి ఆవటా'ని ఒక ఒప్పందానికొచ్చేస్తే ఈ పీడా విరుగడవుతుం దేమో?

సీత: ఏమండి.

చక్ర: చెప్పండి.

సీత: నా పాట మీకిష్టంలేదా?

చక్ర: నీపాటేకాదు ఏపాటైనాసరే— ఐ డోంట్ లైక్. పాటలు పాడుకుంటూ కూచుంటే జీవితాని క్కలిగే లాభమేవిటి? ఆ పాట డబ్బునిస్తుందా, కూడుపెడుతుందా? సీతా, నేను కళాకారుడ్నికాను. కళ, కళంటూ వీధులుపట్టుకు తిరిగేంత తీరుబడీలేదు. నేను ఎదిగే మనిషిని. నాక్కావలసినవి చాలా వున్నాయి. కళని చెప్పి తిరిగే కళాకారులందర్నీ పీకపిసికి చంపాలని వుంటుందినాకు. ఐ హేట్ దెమ్. కళపేరుతో బాగుపడే మార్గాలు వెతికే పెద్దల్నే లైక్ చేస్తాను. వాళ్లే నా దృష్టిలో నిజమైన కళామూర్తులు. ఏ విద్యైనాసరే, అది మనిషిని వున్నపళంగా పెంచి పుద్ధరించాల్సిందే తప్ప, ఇబ్బంది కలిగించకూడదు. అఫ్‌కోర్స్— నువ్వు నీటుగానే పాడొచ్చు. నీ వెనుక అటు మావగారుగానీ, ఇటు నే న్నీభర్తనుగానీ లేకుండా మువ్వొక్కర్తవీ

ఆ పాటల్తో బాగుపడగలవా?

సీత: బాగుపడటమంటే మీ ఉద్దేశం?

చక్ర: బాగుపడడమన్నా, ఎదిగిపోవడమన్నా, పెరిగిపోవడమన్నా, మేసేయడమన్నా, అవతలి వాడి మెప్పు పొందడమన్నా— ఈ ఎట్సెట్రా బాపతంతా నా దృష్టిలో ఒక్కటే. డబ్బు! నేనే ఉద్దేశంతో మాటాడినా డబ్బే ప్రధానం.

సీత: కొందరు డబ్బుని ప్రేమిస్తారు. కొందరు డబ్బుని ద్వేషిస్తారు.

చక్ర. ఫూల్స్. ఫూల్స్ సీతా డబ్బుని ద్వేషించేది.

సీత: మీ దృష్టిలోవాళ్లు ఫూల్సేనేమో! కానీ, మీరంటూన్న డబ్బులో సుఖంలేదు పాణిగారూ!

చక్ర: నేనొప్పుకోను.

సీత: ఉదాహరణకి నన్నే తీసుకోండి. నేను డబ్బులేని మనిషికి పుట్టివుంటే నా బతుక్కి ఒక అర్థం వుండేది. డబ్బున్న ఇంట్లోపుట్టి నాన్నచేతా, మీచేతా నేను నాకిష్టంలేని చాలా విడ్డూరాలు వింటున్నాను. అప్పుడు నా మనస్సెంత అల్లకల్లాడిపోతుంటుందో మీరెవరైనా గ్రహించేరా?

చక్ర: ప్లేటు మార్చడంలో సీతా నీకు నువ్వేసాటి. వెరీగుడ్.... మీనాన్న ఎన్నికల్లో నేనుసాయపడ్డాను గనుకనే ఆయనిప్పుడు మంత్రిగారయ్యేరవునా? ఇంత హెల్ప్ చేసేను గనుక నువ్వునాకు భార్యవయ్యేవు. అదీ కరెక్టేగా. నీ జాతకమనే రూపాయి బిళ్లకిది బొమ్మ! బొరుసు చెపుతాను విను. తాడూ బొంగరంలేని ఆ సత్యంగాడు మీనాన్నకేవిధంగానూ ఉపయోగించలేకపోగా, ఆయన కోపాగ్నికి మలమలమాడి చచ్చేవాడు. నువ్వు వాడిని పెళ్లిచేసుకుని ఈ మేడకి దూరంగా ఎక్కడో ఒకచిన్న పాకలో నీ జీవితం వెళ్లబోసుకునేదానివి. ఆకల్తో చావకపోయినా,వాడు తెచ్చే ముష్టి వందరూపాయలు— మీనాన్న మెళ్లోపడే దండ ఖరీదు— దాంతో బతకడమెలాగో తెలీక, పేదపాటలు పాడుకుంటో ఎన్నాళ్లు బతికేవారు? ఈలోగా, వాడు ఆ సత్యంగాడు నీతో విసిగిపోయి నిన్నొదిలిపెట్టి ఏ టైపిస్టునో, నర్సునో లేవదీసుకుపోయి—

సీత: ఆపండి. బావని అవమానించకండి. అతను మీరనుకున్నంత నీచుడుకాడు. బావ సంగతి నాకు తెలుసు. అతను అమాయకుడు. అతనిలో కల్మషంలేదు. అతని మనసులో యిన్ని భయంకరమైన సుడిగుండాలు లేవు. మీకు తెలుసో తెలిదో —అతను నా మూలంగానే పెళ్లి చేసుకోడం మానుకున్నాడు.

చక్ర: వాడి గురించి ఇంతనీటుగా చెబుతున్నావు, వాడితో లేచి పోతావా ఏవిటి?

సీత: ఛీ!.... ఆ మాటనేందుకు మీనోరెలా ఒచ్చింది? మీమనసెలా ఒప్పింది?

చక్ర: మరేంలేదు. చాలామంది పిరికి సన్నాసులు మనసులో పెళ్లాలమీద అనుమానం పెంచుకుని బాధపడతాతారు. మన సంగతలాకాదు. డైరెక్ట్ ఎటాక్. నాకు అనుమానం కలగదు. కలిగితే 'ఏవిటీ కథా?' అని అడిగేస్తానే తప్ప దాచుకుని కుమిలిపోడం నాకిష్టంలేదు. నిన్ను నిర్లక్ష్యం చేస్తున్నానని నువ్వెన్నోసార్లు అన్నావు. నిజమే.... ఐ డోంట్ లైక్ యూ! పెళ్లం టూవా? అది తప్పనిసరైపోయింది. అంత మాత్రాన అగ్ని సాక్షిగా జరిగిన పెళ్లికి కట్టుబడి మనసుల్ని మోసం చేసుకోడం మహాపాపం! అందుకోసం, మన థియరీ ప్రత్యేకంగా వుంది. సంఘు కట్టుబాట్లకి పూర్తిగా లొంగిపోయేవో సొదిక్కూడా రావు. గనక లొంగినట్టు నటించు. నీ మనస్సుకి ఏం తోస్తే అదిచెయ్యి. ఫినిష్. నీతి, ధర్మం, వగైరాలన్నీ పనికిరాని మాటలు. అందుచేత ఫర్లేదు సీతా, సత్యం మనింటికి ఒస్తూనే వున్నాడుగా— నాకేం అభ్యంతరం లేదు.

సీత: ఏవండీ.... నేను వినలేను. చెప్పకండి. మీ థియరీలతో నాకు అసహ్యం కలిగించకండి. నన్ను బతకనివ్వండిలా. (క్షణమాగి అన్నది) నేనింకేమీ వినలేను.

(చక్రపాణి చాలా వికృతంగా నవ్వి, ఆనవ్వునో చోట ఆపి అన్నాడు).

చక్ర: అన్న, తమ్ముడూ, అక్కా, చెల్లెల్లూ, చివరికి కట్టుకున్న భార్యా ఎవరైనా ఫర్లేదు— నేను బాగుపడేందుకు వాళ్లేవిధంగా ఉపకరించినా సంతోషిస్తాను. నేన్నిజమే చెబుతున్నాను సీతా! నేను రవుడీనికాను. బతకనేర్చిన మనిషిని. ఇనాళ నానోటినుంచి ఈ నిజం విని నువ్వు కుమిలిపోతే చెప్పలేను గానీ, ఒక విధంగా మీనాన్న నాజాతివాడే. అందికే, మీనాన్నకి అల్లుడినయ్యేను. మా జాతి పెద్దలనేకమంది బయటవున్నారు. యుగధర్మం తెలీని గుడ్డిపక్షివి నువ్వు. నీవల్ల నాకొక్కటే లాభం— మావ పరపతిని పంచుకోడం. నీకళ్లు గూడా నిక్షేపంగా వుంటే (నవ్వేడు. చెవులు మూసుకుంది సీత) చెప్పన్లే, కానీ చూసేవ్, నేనేం స్వార్థపరుడినిగాను. నీప్రేమని సత్యానికి పంచివ్వమని ఎందుకు చెబుతున్నానో తెలుసా? ఆరకంగానైనా నువ్వు మానసికంగా కుదుటబడతావని.

సీత: మీకు ఆత్మాభిమానం లేదు. నైతికంగా మీరు చచ్చి పోయేరు.

చక్ర: రెండుముక్కల్లో నా గురించి చాలా కరెక్ట్‌గా చెప్పేవ్, కానిపిల్లా! ఈ విద్యలో నన్నుమించిన గురువులనేకమంది బయటెంతో విలాసంగా,నిశ్చింతంగా బతుకుతున్నారు. వాళ్లందరి మాటేవిటి

## డాక్టర్ కబుర్లు

### అతిమూత్రవ్యాధి వంశపారంపర్యంగా వస్తుందా?

వంశంలో మరెవరికీ అతి మూత్రవ్యాధి లేకపోయినా కొందరికి రావటానికి కారణం ఏమిటి?


కొందరికి ఈరోగం వచ్చే స్వభావం ఉంటుంది. వాళ్లలో వ్యాధి కనిపించకపోవచ్చు కాని వారి దేహాలలో వ్యాధివచ్చే ధోరణి ఉంటుంది. ఈధోరణి వంశ పారంపర్యంగా రావచ్చు.

మరొకవింత ఏమిటంటే కొందరి వంశంలో రెండు తరాలుగా అతి మూత్రవ్యాధి ఉండవచ్చు. వారు తగిన చికిత్స పొందక (రోగనిర్ణయం తప్పుకావటంచేత) వారివంశంలో అతి మూత్రవ్యాధి లేదనుకొనవచ్చు.

ఇంతేకాక, వ్యాధి లోపల అణిగి మణిగి ఎన్నో రోజుల తర్వాత బయటపడవచ్చు. దీనికి చిహ్నాలు: విపరీతమయిన దాహం, తరచు మూత్ర విసర్జన, దురదలు తీపి కోసం తహతహ, బలహీనత, తేలికగా జబ్బుపడటం వదలని బడలిక.

ఒక పెద్దమనిషిని ఎవరో అడిగారుట, 'పిచ్చి తల్లి దండ్రుల నుంచి సంక్రమిస్తుందా?' అని.

'పిల్లల దగ్గరనుంచీ రావచ్చు,



నన్నాడుట ఆయన. తమ పిల్లలకి అతి మూత్రవ్యాధి ఉందని తెలిసిన తర్వాతనే ఎందరో తామూ తగిన పరీక్ష చేయించుకుంటారు.

హెచ్. ఎల్. హార్షన్‌సోన్

(కాసేరయిటు)

## లిట్ క్విజ్ నెం. 38–18 క్లూలు

1. నిజంగా, అసందర్భత్వం/ఉన్మాదం అప్పుడప్పుడు సంభవించుట బుద్ధిమంతులైన వ్యక్తులకు చిహ్నమైన యడల అట్టి ఆదర గౌరవాల పాశించేవారు అరుదుకాదు.

2. మన అభిలాషలు/భావనలు మన జీవనాలను నడిపే గొప్ప శక్తిని కలిగిస్తాయి.

3. ధర్మములు పలు స్వరాలలో ప్రసంగించవచ్చు, పలు ముఖ వైఖరులను దాల్చవచ్చు, పలుభిన్న భాషలలో ప్రసంగించవచ్చు, కాని వాటి ఒక్కటే ప్రామాణిక స్వరం దయా—భావం/అంతరాత్మిక స్వరం అయివున్నది.

4. భారతీయ బజార్లు ధరల హెచ్చు—తగ్గుల సందర్భంలో చాల సహకారి/చంచలం అయివున్నవి.

5. ఒక మానవుడు జీవితమును ఎట్లు గడిపెనో! మీరు తెలిసికొనగోరే యడల అతడు ఎట్లు మరణించునో/వస్త్రధారణ మొనర్చునో వీక్షించుట సర్వదా అవసరం.

6. ఒకవస్తువు యొక్క స్వత్వం / అస్తిత్వం, స్వయం ఆ వస్తువుతో భిన్నంకాదు.

7. శిక్షణ వ్యక్తియొక్క మనస్సము / వ్యక్తిత్వమును అతనిని సామాజికం గాను మరియు ఆధ్యాత్మిక ంగాకూడ వికసింపజేయునట్లు వృద్ధిపొందుంచుతుంది.

8. ఏ భాషలోనైనా అభిప్రాయము యొక్క మధురార్థములను ప్రకటించుటలో విశ్వాసపాత్రత/వశ్యత మరియు శైలియొక్క శుద్ధత నిదానంగా వృద్ధియగును.

9. నిజంగా మానవుడు ఎంత ఎక్కువగా పొందియుంటాడో / వాంఛించుతాడో అతడుఅంత ఎక్కువగా భిక్షకుడవుతాడు.

10. ఇతిహాసం / సమాజం మరియు సభ్యత, మానవ మనోబాహుళ్యతా నిరూపణలు.

11. ఎవరి హృదయం శూన్యం మరియు ఆశా/ప్రేమ రహితమై యుండునో ఆవ్యక్తి ఒక్క క్షణమాత్రమైనా జీవింప జాలరు.

12. కేవలం మానవ / వినమ్ర జీవిగా మనం ఈశ్వరుని అన్వేషింపగలం మరియు ఆయనలో విలీనమైపోవ యత్నింపగలం.

13. మన శిక్షణలో ఆదర్శవాద/యదార్థవాద మందు ఇంకనూ లోపము గలదు.

14. ప్రకృతి మన ప్రేరణ / మనోరంజనకు శాశ్వత చెలమయై వున్నది.

15. మొదలంట ఉపేక్షింపబడే పక్షంలోస్వతంత్రత/నైతికత రాజనీతిజ్ఞ జీవనమందు అత్యుచ్చ మేరలయందు నిలిపియుంచబడజాలదు.

16. స్థిరపరచబడిన ధరలు బజార్లకు/లాభములకు గ్యారంటీ భావమును సమకూర్చును.

17. భారతదేశంలో మనం పేదరికము / స్థిరత్వమును స్వభావికంగా తలంపజాతుము.

18 ~~~జమైనా అది ఎంత సభ్యతగల్గినదిగా వున్నను ఏ దేశమైనా అది ఎంత బాగుగా సుసంఘటిత పరచబడినదై యున్నను వ్యవస్థ/ధర్మం లేనిదే వర్థిల్లి నేరదు.

## No. 38: 18 CLUES

1. Indeed, if **Absurdity Insanity** is sometimes the hallmark of genious, the claimants for the honour are not so rare.

2. Our **Ambitions Emotions** constitute the great driving power of our lives.

3. Religions may speak with many voices, may wear many faces may speak in many dialects, but their one authentic voice is the voice of **Compassion / Conscience.**

4. The Indian market is very **Conducive / Sensitive** to the movement of prices

5. If you want to know how a man has lived it is a ways necessary to see how he **Dies/ Dresses!**

6. The **Essence / Existence** of a thing is inseparable from the thing itself.

7. Education aims at so moulding the **Faculty / Personality** of the individual as to develop him socially as well as spiritually.

8. **Fidelity Flexibility** in the expression of fine shades of meaning and precision of expression are matters of slow growth in a language

9. Really the more a man **Gets / Wants**, the more he is a beggar

10. **History Society** and civilization are the mind of man writ large.

11. Nobody can live for a moment if his heart is blank and devoid of **Hope/Love.**

12. It is only as a **Human Humble** being that we can seek God and try to unite with Him.

13. Want of **Idealism/Realism** still clings to our education

14. Nature is our perennial fountain of **Inspiration / Recreation.**

15. **Liberty / Morality** cannot be preserved at high levels of political life when it is ignored at the bottom.

16. Stabilised prices imply guaranteed **Markets / Profits.**

17. We, in India, have tended to take **Poverty / stability** for granted.

18. No society however civilised it may be, no State how-ever well organised it may be can do without **Regulation/Religion.**

గమనిక: పై క్లూలు భారతీయ గ్రంథకర్తల పుస్తకములనుండి తీసుకొనబడినవి. అవి పూర్తి వాక్యములు మరియు వేరువేరుగా పూర్తి అర్థవంతమైనవి. గ్రంథకర్తలు, వాటి పుస్తకముల పేర్లు, అఫిషియల్ సొల్యూషన్‌తోపాటు లిట్ క్విజ్ వీక్లీలో ప్రచురించబడును.

## ఆశ్రయం

సీతా: నీ దగ్గరేమైనా అద్భుతశక్తులుంటే మమ్మల్ని శపించి పారేయ్. వెధవలం నల్లుల్లా మాడి చస్తాం. శపించగలవా?

సీత: అన్నింటికీ ఆభగవంతుడే వున్నాడు.

(కారుశబ్దం వినిపించింది)

చక్ర తప్పుకో. మావగారొచ్చినట్టున్నారు. ఇక మాటాడకు, బాగా అలిసిపోయివుంటారేమో ఆయనకి చక్కటి విశ్రాంతి అవసరం. (మాటాడుతూనే బీరువా దగ్గరికి వెళ్లి దాంట్లో వున్న బ్రాందీసీసా తీసేడు) నన్ను విసిగించినట్టు ఆయన్ని విసిగిస్తే ప్రయోజనం సున్నా. మావగారికి మందివ్వాలి. అతికష్టమ్మీద నేర్చుకున్నారు పాపం! వందమైళ్లదూరం నుంచి కార్లో ప్రయాణం. ఒళ్లునొప్పులు తప్పవు. మంత్రి పదవి మజా కాదు.

(ముందుగా రామదాసు ఒచ్చేడు)

చక్ర: భేష్.... అనుకున్నట్టు మందుతో రెడీగా వున్నావు. ఎంతైనా తెలివిగలవాడివి.

చక్ర. పారం ఆపు. మావగారు......

(చెన్నకేశవులు మెరిసిపోతూ వొచ్చేడు. అలా చేతిమీద పూలదండ ఖరీదులోనూ, అందంలోనూ చెప్పతగ్గది )

చెన్న: దాసూ!

దాసు: సార్!

చెన్న: ఇవాళ నేనెక్కడికీ రాలేనోయ్! (దండని అవతలిలగా విసిరేడు. వొచ్చి సోఫాలో కూచున్నాడు) అవునయ్యాదాసూ! ఇంతకీ వాడేవంటాడు? ధరలవీ అందుబాటులో లేవంటాడు, అంతే గదూ.

దాసు. అవున్సార్!

చెన్న. దానికి నేనేం చెప్పేనో గుర్తులేదు దాసూ! ఇవాళ పేపరు చదివి చెప్పు. వాడు అడిగిందానికీ, మనం చెప్పిందానికీ—ఏవిటీ—అంతే. అదంతా సరిపోయిందో లేదో చూడు దాసూ!

దాసు: మరి సింహాచలంగారి వ్యవహారం? అతనేమో శోభనాద్రి గారికావలసిన వాడు.

చెన్న: అవునయ్యోవ్ దాసూ! గుర్తుంచుకో. వాడి బాసెవడూ? రాజులు గదూ, సాయంత్రం గుర్తు చెయ్యి, ఫోన్ చేద్దాం. ప్రమోషనేగా?

దాసు: లిటిగేషను గూడా వుందండి. సింహాచలం కంటే అవతల వాడెవడో సీనియరుట. దావాలు కోర్టులా అని ఒకటే హడావిడట.

చెన్న: దాసూ! దావాల గురించిన నాకుటయ్యా చెబుతావ్. అవతల వాడికి ప్రమోషన్‌నిచ్చి అడవుల్లోపారేసి, ఎవడువీడూ, పేరేమిటన్నారు, సింహాచలం గదూ, కొత్త పోస్టు ఒకటేసి దాంటో యిరికించేస్తే సరిపోలా?

దాసు: సరిపోతుంది సార్! కానీ.....

చెన్న: దాసూ! నువ్వూ మందలో చేరేవేమిటయ్యా! ఇవన్నీ మన వ్యవహారాలు.

(చక్రపాణి బ్రాందీసీసా, గ్లాసులూ సర్ది టీపాయ్ మీదవుంచేడు. చెన్నకేశవులు నవ్వుతూ పుచు

చక్ర: నువ్వన్నట్టే సీతని ప్రేమించడం ప్రారంభి స్తానే అనుకో. దానివల్ల నువ్వుపొందే 'లాభం' ఏమిటి?

సత్య లాభం. ఇక్కడగూడా వ్యాపారాన్ని గుర్తు చేయకుపాణి! నాకు బాధగా వుంటుంది.

చక్ర లాభంకాకపోతే మరోటి. సీతని ఉద్ధరించమని కోరడంలో నీ ఉద్దేశమేమిటి?

సత్య: సీత సుఖపడాలి.

చక్ర: దాని సుఖదుఃఖాల్తో నీకేమిటి పనంటున్నాను?

సత్య సీత నా ప్రాణం.

చక్ర నిజం?

సత్య ఈనిజం నీకెప్పట్నుంచో తెలుసు. సీతమీద నాకు ప్రేమగానీ, జాలిగాని దూరంకావు.

చక్ర సీతనింకా ప్రేమిస్తూనే వున్నావా?

సత్య: ఏంతప్పా? మనిషిని మనిషి ప్రేమించడం నేరమా?

చక్ర: నువ్వు సీతని ప్రేమిస్తున్నట్టే నేను మంజూని ప్రేమిస్తున్నాను.

సత్య: కాదు కామిస్తున్నావు.

చక్ర: నువ్వు సీతని కామించడంలేదని ఋజువుందా?

సత్య: నా ఆత్మ!

చక్ర: నాన్‌సెన్స్, యూస్‌లెస్ ఆర్గ్యుమెంట్!

సత్య అదినీబోటి అనాగరికుడికి అర్థం కాదు.

చక్ర: నేనా అనాగరికుడ్ని?

సత్య: జీవితమంటే నువ్వాడే పదమూడు ముక్కలాటకాదు పాణి! దారుణమైన నీ ప్లాన్స్‌కి ఇంత టితోనైనా మంగళవాక్యం పలుకు సీతకి జీవితం పట్ల ఆసక్తి కలుగజెయి సీత అమాయకురాలు. అల్పసంతోషి. నిన్ను దేవుడిగా ఎంచి జీవితాంతం నీకు ఋణపడి వుంటుంది. ఈ తృప్తిపిమించిన సుఖం మంజూలోగానీ, సీసాల్లోగానీ దొరకదు

చక్ర: మంజూ అంటున్నావు, పదమూడుముక్కలాటంటున్నావు, సీసాలంటున్నావు— ఏవిటీ కథ? నాగురించి అంతా తెలుసుకునే వొచ్చేవా?

సత్య సీతతో నీ పెళ్లయిన ఈ రెండేళ్ళుగా నేను నీ విషయాలే సేకరిస్తున్నాను.

చక్ర వెరీబేడ్ హాబీ! టూ ఇయర్స్ .. నీ జీవితంలో రెండేళ్లు ఎందుకూ పనికిరాకుండా తగులడి పోయేయి. వెర్రివాడా? నీ గురించేవిటో నువ్వు చూచుకోడం మాని పరాయి వాడి జోక్యానికి పోయావా? వేస్ట్. ఈ రెండేళ్లలో— పెళ్లి చేసుకుంటే ఇద్దరు పిల్లల్ని పొందేవాడివి,వ్యాపారంచేసి, బాగుపడటం తెలుస్తే ఏభై అరవై వేలు సంపాయించే వాడివి, మజా చేయడం ప్రారంభిస్తే క్లైమేక్స్ పొలిమేరల్లో వుండే వాడివి. రాజకీయాల్లో తిరగడం నేర్చుకుంటే ఛోటానాయకుడివై వెలిగేవాడివి, ఖూనీలుచేసే తాహతుంటే ఏభైమందిని జనాభాలెక్కల్లో తగ్గించేవాడివి— ఇవేమీ చేయలేకపోగా, పేం కుక్కలాగా నన్ను పసిగట్టడంతోటే రెండేళ్ళు గడిపేసి ఫూల్‌వైపోయేవు. ఐ పిటీయూ. నిన్నీ స్థితిలో చూస్తుంటే ఏడుపు ముంచుకు వస్తోంది లే చిట్టీ— అక్కడమందుంది. రెండు చుక్కలు పుచ్చుకుంటే ఉత్సాహం పొంగి, నా కారెక్కికూర్చుంటావు. ఆతర్వాత నువ్వు చేయబోయేదంతా మజానే!

చెప్పేది వింటున్నాను.

చక్ర: ఇంకోచక్కటి రహస్యం చెబుతాను. అది గూడా విను. (గబగబా వెళ్ళి సీసాలో బ్రాందీన్ని గ్లాసులోకి వొంచి తీసుకొచ్చేడు) ఇది పుచ్చుకో. నేను చెప్పేది వింటే నువ్వు ఉక్కిరిబిక్కిరై పోయి తట్టుకోలేక సతమతవుతావు మనిషినా పరిస్థితుల్లో స్టడీగా నించోబెట్టడం ఈ ద్రవానికే తెలుసు. అది దాని డ్యూటీ .పుచ్చుకో.

సత్య: అఖ్కర్లేదు.

చక్ర: అయితే నేను పుచ్చుకుంటాను. (కొంచెం రుచిచూచి సత్యం చుట్టూ తిరుగుతూ చెప్పేడు) నిజమేనోయ్ సత్యం. నువ్వు చెప్పిందంతా నిజమే నేను సీతకి అన్యాయం చేస్తున్న మాటెంతో నిజం. (సీతా, సుబ్బారావూ వొచ్చి గుమ్మం దగ్గర నించున్నారు) నాసరదాల్తో, నా సుఖాల్తో సీతని పూర్తిగా మరిచి పోయేను. పొర్టునేట్! నువ్వు సీతని ప్రేమిస్తున్న మనిషివి గదూ, సీత దుఃఖ పడితే నువ్వు చూళ్ళేవుగదూ, పాపం— అది గూడా నిజమే! సీతమీద ఇంత జాలీ ప్రేమా వున్న మనిషివి నీకు నేనిప్పుడేం చెప్పినా చేయగలవు. నేనేమో నువ్వనుకున్నంత అర్థంటుగా మంచి సన్యాసినై పోయేందుకు అవకాశాలు తక్కువ. సీత సుఖపడాలంటే ఒకేఒక మార్గం వుంది—విను— లీగల్‌గా సీత నా పెళ్ళామే, సీతని సంతోషపెట్టే కార్యక్రమం నువ్వు ఆరంబించు సత్యం. విత్‌ప్లెజర్ నేన్దానికి యిస్తుంటాను. ఇక సమస్యేలేదు.

సత్య: (చివాలునలేచి చెయ్యెత్తేడు) యూ రాస్కెల్!

సీత. బావా!

(సత్యం ఎత్తినచేతిని దించాడు).

చక్ర: (క్రూరంగా నవ్వేడు) గుడ్డిదైనా నీ ప్రతి చర్యనీ గమనిస్తోంది సీత నా ప్రాణం తీసేవాడివి క్షణంలో. సీత మాటతో ఠక్కున ఆగిపోయేవు మా యిద్దరి సఖ్యం యిప్పుడర్థమైందనుకుంటాను (రుద్రుడయ్యాడు) ఫూల్! నన్ను కొట్టి పారేసే మనిషివా? అవుట్ క్షణంలో యిక్కడ్నుంచి వెళ్ళిపోవాలి. లేకపోతే కాల్చి పారేస్తాను.

సీత వెళ్లిపోబావా? మళ్లా ఈ యింటికి రాకు నా మీదనీకు మమకారం ఎందుకుండాలసలు? నేను నీకు పరాయిదాన్ని వెళ్ళిపో బావా! నేనిక్కడ వుండటం మూలంగానే కదా ఒచ్చేవు మళ్ళా నువ్విక్కడికి వచ్చే అవసరం వుండదు. నేనో నిశ్చయానికి వచ్చాను ఈ పాపిష్ఠి బ్రతుకు యింకా బతకలేను. నా మూలంగా మీకెవ్వరికీ యింకా ఏ ఇబ్బందీ వుండదు నేను వెళ్లిపోతాను. మీ అందరికీ దూరంగా వెళ్లిపోతాను. ఎక్కడో రాలిపోతాను. నా శవాన్ని సైతం మీకందకుండా చేస్తాను సెలవు బావా . ఇక వెళ్ళిపో ..

(చెన్నకేశవులు రామదాసుతో మేడదిగి ఒచ్చేడు)

చెన్న ఏవిటీకాకిగోల . వెళ్లిపో. . వెళ్లిపోతా .దాసూ సంగతేమిటో కనుక్కో .. ఈ ఇల్లు ఎసంబ్లీ అయిపోతుంది . ఈ ఇంట్లో నిద్రపోడానికి వీలుందో లేదో గూడా కనుక్కో. వీళ్ళేదంటే అందర్నీ బయటికి లోసి తలుపులు బిగించు. ఇడియట్స్

చక్ర: మీ మేనల్లుడొచ్చి చిన్నగాలి దుమారం సృష్టించేడు. అమ్మడేమో ప్రాణం తీసుకుంటానని మారాము చేస్తోంది.

చెన్న అంతముచ్చటగా వుందా? దాసూ .. మేడ మీద నా రివాల్వరుంది. పట్టుకొచ్చి సీతకివ్వు.

సీత. నాన్నా!

చెన్న: సైలెన్స్.

సుబ్బా ఏం జోకురా బాబూ! బాబాయికి జై.

చెన్న నోర్మూయ్యరా సుబ్బిగా వినండి ఎవరైనా నోరు తెరిచేరో... పీక నులిమి వేస్తాడు దాసు . పదవోయి దాసు

(దాసు చెన్నకేశవుల్ని మేడమీదికి తీసుకువెళ్ళాడు)

చక్ర. విన్నారుగా అదీ విషయం ఎవర్నో ఒకర్ని కాల్చి చంపాలని మామగారికి సరదాగా వుంది తర్వాత మీ యిష్టం


(ఫోన్ మోగింది చక్రపాణి అందుకున్నాడు).

చక్ర: సారీమంజూ!.... లేటయిందికదూ ఇదిగో ఒచ్చేస్తున్నా

(ఏం చేయాలో తోచక మిగతా ముగ్గురూ అలా హోయిలై బొమ్మల్లా నించున్నారు. వాళ్ల నా స్థితిలో చూస్తున్న చక్రపాణికి సరదాగా వుంది. సరిగ్గా అప్పుడే తెర పడింది )

(ముగింపు పైవారం)

(ముగింపు పైవారం)






(గత సంచిక తరువాయి)

**మూడవ భాగం**

(ఇది నెలరోజుల తర్వాత చెన్నకేశవులి మేడ లోనే జరిగిన ఉదంతం మేడలో మునుపటి హంగులన్నీ వున్నా, అక్కడ దిగులు కాపురం చేస్తోంది సీతఫోటో, మధ్యగుమ్మం మీద వ్రేళ్లాడుతోంది ఆఫోటోకి దండవేసేరు మేడమెట్లు దిగుతూ చెన్నకేశవులు సీత ఫోటోవేపు చూసేడు మెట్ల మీదనే నించుని సుబ్బారావుని పిలిచేడు )

చెన్న సుబ్బారావ్ తొరగారా!

సుబ్బా (ప్రక్కగదిలోంచి సుబ్బారావు సూట్ కేసుతో సహా హాల్లోకి వచ్చేడు) పిలిచేవా బాబాయ్?

చెన్న పిలవడంకాదురా, గొంతు పగిలేట్టు అరిచేను మా అమ్మఫోటోకి దండ వేసింది ఎవడ్రా?

సుబ్బా నేనుకాదు బాబాయ్

చెన్న చక్రపాణిగాడేనా?

సుబ్బా అవును సీతకి దండవేసి, కళ్లలో నీళ్లు నింపుకుని పదినిమిషాలపాటు బొమ్మలా నించున్నాడు గూడాను

చెన్న కాల్చి పారేస్తానని చెప్పు అది వున్నన్నాళ్లూ దాని వుసురు పోసుకున్నాడ్రా వాడు అది పోయిందిగా, ఇక దండలేయడం మొదలెట్టాడు వాడు హంతకుడు పక్కామర్డరర్ పిస్తోలు, కత్తి, విషాల్తో మనుషుల్ని చంపడు వాడు కేవలం, వాడి మాటల్తోనే చంపేయగల మొనగాడు దండలేస్తాడా దగాకోర్! వాడిని నమ్మి వాడి మాయమాటలకి మత్తెక్కి కన్న కూతురు ఉసురు పోసుకున్నాను తీసేయ్ ఆదండ ఆపుణ్యాత్మురాలికి వాడెవడు దండ వేయడానికి? తీసి పారేయ్

సుబ్బా (దండతీసి చెన్నకేశవులికిస్తూ అన్నాడు) పోనీ, నువ్వు వేయ్ బాబాయ్

చెన్న (తన చేతులు చూచుకున్నాడు) వొద్దురా సుబ్బారావు! ఈ చేతులు గూడా పాపంచేసు కున్నాయి నేనూ దుర్మార్గుడినే దండవేయ డం నాచాతగాదు ఒకపని చెయ్యి అది బతికి నన్నాళ్లు నీతోనూ, సత్యంతోనూ మనసు విప్పి మాటాడింది మీయిద్దరే దానికి స్నేహి తులు నువ్వే దండ వేయ్

సుబ్బా (అదేదండని సీత ఫోటోకి వేసేడు) ఇవా ళైతే వేసేను గానీ, రోజూ ఎలా బాబాయ్? ఈఇంట్లో వుండేది నువ్వా, బావగారూను మీ యిద్దర్లోనే.

చెన్న బావగారెవడ్రా సన్నాసీ! నాకూతుర్తో వాడూ చచ్చేడు! ఇక ఈయింట్లో వాడికి స్థానం లేదు తెలిసిందా?

సుబ్బా అదేంమాట? నీకతను అన్ని విధాలా సాయ పడిన మనిషి

చెన్న అదిగో— ఆసాయంతోనే నన్నుముంచేడు ఆపేరుతోనే నాకూతురిగొంతు కోసేడు మహా తల్లి! ఎక్కడ కన్నుమూసిందో ఏమో? ఒరేయ్. నీతోనూ ఏం చెప్పిందికాదా?

సుబ్బా ఆరోజు ,సీత అందర్తోనూ చెప్పింది గదా బాబాయ్ తన శవాన్ని సైతం మనకిదక్క నివ్వనని

చెన్న అయిపోయిందిరా? అంతా అయిపోయింది ఇక్కడ సుఖాల్నీ, దర్జాల్నీ అన్నింటిని తనతోనె తీసుకు పోయింది ఇక మిగిలింది చీకటి చీకటి

సుబ్బా మనసు కుదుట పరుచుకోవాలి బాబాయ్ ఎన్నాళ్లని పోయిన వాళ్లగురించి బాధపడతాం చెప్పు?

చెన్న (మళ్ళా మేడెక్కుతూ అన్నాడు) ఒరేయ్ నామనసేం బాగోలేదురా దాసువస్తే కిందే కూచోబెట్టు మేడమీదికి పంపకు నేను ఏకాం తంగా కూచోవాలి

సుబ్బా రైలుకి వేళయింది నేను వెళ్లిపోవాలి

చెన్న వెళ్లిపోతానంటావా? అవున్లే ఇక్కడ సీత లేదుగదూ! వెళ్లిపోక ఏం చేస్తావులే! అవున్రా అబ్బీ! నువ్వు చెప్పింది నిజం

(నీరసంగా నవ్వేసి మేడ మీదికి వెళ్లిపోయేడు అతనలా వెళ్లగానే బయటనుంచి దాసు వొచ్చేడు దాసు చెన్నకేశవుల్ని అనుసరించ బోయేడుగాని సుబ్బారావు అతన్ని పట్టుకుని ఆపేడు.)

సుబ్బా: ఇప్పుడు వెళ్లకండి బాబాయి మనసు బాగోలేదు

దాసు (సుబ్బారావుని ఎగదిగా చూసేడు) నేనాయన పెర్సనల్ అసిస్టెంట్‌ని

సుబ్బా తెలుసండిబాబూ! మిమ్మల్ని మేడమీదికి రావద్దని నాతో చెప్పేడు.

దాసు వారం రోజుల్నుంచీ చూస్తున్నాను.

సుబ్బా ఏవిటో?

దాసు ఇక్కడివరస ఏం బాగోలేదు గొంతుమీద కూచున్న వ్యవహారాలు చాలావున్నాయి

సుబ్బా వుంటాయిమరి! గాని దాసుగారూ! ఇవన్నీ బాబాయికి తెలీకూడదు సీత పోవడంతో గొప్ప షాక్ తినేసేడు

దాసు ఇవాళ శోభనాద్రిగారింటో డిన్నరుందిసార్!

సుబ్బా తిన్నగా మీరొక్కరే వెళ్లండి స్వామీ!

(దాసు, ఏం చాతగాక తలపట్టుకు కూచు న్నాడు )

సుబ్బా ఎంచక్కా మీయింటికి వెళ్లిపోగూడదూ?

దాసు వారంరోజుల్నుంచీ అదేచేస్తున్నాను కాని సార్, మనకి చేతినిండా పన్లేకపోతే తోచి చావదు.

సుబ్బా అంతేనా? లేక మీ హోదా పెరగదా?

దాసు హోదా? (తేలిగ్గా నవ్వేడు కాలుమీద కాలు

వేసుక్కూచున్నాడు.)మన హోదాకేవిటిభంగం? మనహోదా మీకుందేమో చెప్పండి చూద్దాం

సుబ్బా: లేదు బాబూ! కేవలం గుమాస్తాగాడిని

దాసు: అల్లారండి దారికి. మీజీతం మీకేమైనా సరిపోతుందా?

సుబ్బా: సరిపెట్టుకుంటున్నాను. ఏవో నాలుగు ట్యూషన్లు గూడా చెప్పుకుంటున్నాన్లేండి.

దాసు: ఎవరికి? పిల్లకాయలకేగా? వెరీబేడ్. ఇక్కడ మనం గూడా ట్యూషన్లు చెబుతాం. ఎవరి కనుకున్నారు? పిల్లకాయలకి కాదు. యమ్మెల్యే బాబులకు చెబుతాం. ఒక ఎమ్మెల్యే వున్నారు. పేరు చెప్పను. గురువుగారికి అఆలు నేర్పింది నేను. తెలుగైంతర్వాత—మోజుకొద్దీ—ఇంగ్లీషు నేర్ప మన్నాడు. ఆల్‌రైటని ఏబీ సీలునేర్ప డం ప్రారంభించేను. ఇవాళే 'కె' దిద్దు కుంటున్నాడు. 'తొరగాచెప్పు పంతులు. ఇంతాలస్యమేంటి?' అంటాడు. ఫర్లేదుసార్ 'కె' అంటే ఏవిటనుకున్నారు? సగం అక్షరా లొచ్చినట్లు లెక్క. ఈఎన్నికలకి ఇక్కడికిచాలు. మిగతా సగం వొచ్చే ఎన్నికలో నేర్చుకోవచ్చావ టాని నచ్చ చెప్పేను. మానవుడు నోరెత్తలేదు. ఆయనే గనక 'జడ్' వరకూ నేర్చుకుంటే మనల్ని నోరెత్త నివ్వడు. అది వేరే విషయం. మన చేతిలోనే వాళ్ల పిలక లుండాలి. అది గురువుగారి పాఠం. !

సుబ్బా: బావగారేగా? పాపం బావగారి రోజులు బాలేదు. బాబాయికీ బావగారికీ క్షణం పడిచావడం లేదు.

దాసు: మామా అల్లుళ్ల తగాదాలు ఎన్నాళ్ళుం టాయిలెండి. మన ఎరికలో మహా మహా వాళ్లే రాజీ కొచ్చేస్తున్నారు. ఉదాహరణకి, నాదగ్గిర అఆలు నేర్చుకున్న ఎమ్మెల్యే గారు రోజా కొకర్తో తగాదాపడి, రోజుకో పార్టీ మారి ఖంగారు పడుతున్నా—ఎవరూ అయన్ని 'ఛీ, ఫో' అని కసిరి కొట్టలేదు తెలుసా?

సుబ్బా: అన్నట్టు దాసుగారూ! మీ శిష్యుడికి అక్షరాలు నేర్పడమేనా లేక ముష్టి యుద్ధాలూ కుస్తీలూ, కసరత్తులూ అవన్నీ నేర్పుతున్నారా?

దాసు: జోక్ చేస్తున్నారు.

సుబ్బా: కాదుబాబూ నిజమే చెబుతున్నాను. ప్రభు త్వాలు పడిపోవడం మీరు వినడం లేదా దాసుగారూ? అక్కడెక్కడో రాళ్లు రువ్వుకుం టున్నార్ట, చొక్కాలు చింపుకుని ముష్టి యుద్ధాలు చేస్తున్నార్ట. కుస్తీలు పడు తున్నార్ట, ఒకటా బాబా?

దాసు: అప్రమాదాలగురించి నాకు చెప్పకండి. ఆవిష యాలు మనం మాటాడుకోకూడదు. విద్యా దానమన్నారు అది మహా గొప్పదానం గనక మనం చేసి పారేస్తున్నాం.

(చక్రపాణి లాల్చీ పైజమాతో లోపలికొచ్చేడు అతన్ని చూచి మాటలాపేరు. చక్రపాణి సీత ఫోటో వేపు భారంగా చూచి ఓమూలకుర్చీలో కూర్చుచున్నాడు. అతనికి సుబ్బారావుసూటు కేసు కనుపించింది.)

చక్ర: వెళ్లిపోతున్నావా సుబ్బారావూ?

సుబ్బా: (సూటు కేసు పుచ్చుకున్నాడు.) అవును బావగారూ! మీరొచ్చే వరకూ వుంటే మీగ్గూడా చెప్పి పోవచ్చు గదాని మీకోసమే ఎదురు చూస్తున్నాను. మీరొచ్చేరుగా. శెలవు. ఇక వెళ్లొస్తాను. వొస్తానండి దాసుగారూ! బాబాయి మేడదిగొస్తే నేను వెళ్లినట్లు చెప్పండి.

(సుబ్బారావు వెళ్లిపోయేడు. దాసు గుమ్మం వరకూ వెళ్లి మళ్లా చక్రపాణివేపు నడిచేడు.)

దాసు: అద్దంలో చూచుకో ఎంత నీరసించిపోయేవో?

చక్ర: అదిసరేగానీ నేను చెప్పింది తెచ్చావా?

దాసు: (జేబు తడుంకొని అన్నాడు) తెచ్చేను.

చక్ర: గుడ్. ఇవాళ ప్రళయం జరుగబోతోంది దాసూ!

దాసు: నాకేవిటో భయంగా వుంది పాణి!

చక్ర: చిత్రమేవిటంటే భయంభయమంటూనే నువ్వెన్నో సాహసాలు చేయడానికి సిద్ధపడు తున్నావు. నీ పవర్ అలాంటిది. ఇవాళ్టితో మావకీ నాకూ మధ్య లావాదేవీలు పూర్తవ్వాలి సీత పోయినందుకు ఆయనొక్కడే కాదు ఏడ్చేది. ఇవతల నేనెంత కుమిలిపోతున్నానో తెలుసా?— నామాటవిని నాతో మావయ్య రాజీకొచ్చేడా సరేసరి. లేదూ—

దాసు: చెప్పకురా బాబూ!నువ్వుత్తరౌడీవైపోతున్నావు

చక్ర: (నవ్వేడు) ఇంకెక్కడ రౌడీ? సీతచావుతో ఈరౌడీ నవనాడులూ కృంగిపోయేయి దాసూ! ఈపులి కోరలూడ బెరికింది సీత. నన్ను పెద్ద ఇబ్బందిలో ఒదిలి వెళ్లిపోయింది. కాని, ఈమలుపు నేను వూహించలేదు. ఏవిటోరా దాసూ, అనుక్షణం సీత నాకు గుర్తుకొస్తోంది. శపించిందేమో, సుఖం లేకుండా చేస్తోంది.

(మేడ మీద శబ్దమైంది.)

దాసు: ష్. గట్టిగా మాటాడకు. ఆయన దిగొ స్తున్నాడల్లే వుంది.

చెన్న: సుబ్బారావ్: నాకు సీత కనుపించిందిరా. సీత కనుపించింది.

(గబ గబాకిందికి దిగొచ్చేడు. దాసునిచూస్తూ అన్నాడు.)

చెన్న: దాసూ! నాకు సీతకనుపించిందోయ్. మనతోటలో రావిచెట్టు పక్కన నిలబడి ఏడుస్తూ కనిపించింది. చూస్తున్నంతలో, నాతల్లి మళ్లీ మాయమై పోయిందోయ్.

దాసు: సార్! మీరు కాసేపు కూచోండి. మీమనసు కుదుట బరుచుకోండి.

(చక్రపాణి లేచి నించున్నాడు. చెన్నకేశవులు కూచున్నాడు.)

చక్ర: నేనూ, సీత స్మృతులనుంచి తప్పించుకో లేక పోతున్నాను.

చెన్న: నువ్వు నోర్మూయ్. నువ్వు మాటాడకు సీతకి నీకూ సంబంధమేవిటసలు? నన్ను ఆశ్రయించే నిమిత్తమే సీతని వుపయోగించు కున్నావు. అంతే. ఏపాపం ఎరగని సీత అన్యాయమై పోయింది. సీత పేరెత్తడానిగ్గూడా నీకు హక్కులేదు. తెలుసా? దాసూ, అతన్ని నాతో మాటాడొద్దని చెప్పు.

(అప్పుడు ఫోన్ మోగింది. దాసు ఫోను తీసుకున్నాడు. విన్నాడు.)

దాసు: (చక్రపాణిని ఉద్దేశించి) మిస్ మంజుల నిన్ను పిలుస్తోంది.

చెన్న: (మంజుల పేరు వినగానే రుద్రుడయ్యేడు) ఏది ఇలా యివ్వు (ఫోన్ పుచ్చుకుని గట్టిగా అరిచేడు.) ఇదో అమ్మాయ్... వాళ్ల దగ్గి రుంచుకునే ఫోన్ చేసావా?....వాళ్లదగ్గి రుంచుకొనే ఫోన్ చేసేవా అంటున్నాను. జాగ్రత్త. కాల్చి పారేయగలను. వింటున్నావా ఛీ.... ముందా ఫోన్ పెట్టు. మళ్లాయిల్లాంటి బుద్ధితక్కువ పనులుచేసేవంటే అతన్నీ నిన్నూ ఫాస్సీ కార్నర్ సెంటర్లోనించోబెట్టి కాల్చి పారేస్తాను. ఫోన్ పెట్టేయ్. (ఫోన్‌పెట్టేస్తూ అన్నాడు.) వెధవదర్జా యిదీనూ. అముండా, ఈరౌడీ— వీళ్లిద్దరే దాసూ—నాకూతుర్ని పొట్ట పెట్టు కున్నది.

చక్ర: మావగారూ!

చెన్న: ఖబడ్దార్! మన బంధుత్వం సీతతోనే పోయింది. నన్నాపేరుతో పిలిస్తే నేనూరు కోను. ఒళ్లు చీరేస్తాను. నాకూతురి గొంతు కోసిందినువ్వుకాదూ?

చక్ర: (కోపం వొచ్చింది). అప్రయత్నంలో మీరూ చేరేరు.

చెన్న: నోర్మూయ్.

చక్ర. నో...నేను నోరుమూసుక్కూచోడానికి వీల్లేదు. మనం ఇవాళ కొన్ని నిజాలు మాటాడుకోడం మంచిది. మీరన్నట్టు మీ ఆశ్రయం చేరేనిమి త్తమే నేను కొన్ని త్యాగాలు చేసేను. మేన మామ కూతుర్ని కాదన్నాను. నన్ను పెంచి పెద్దచేసిన అన్నయ్యని గెటవుట్ అన్నాను. చివరికి మీసీతని కట్టుకున్నాను. ఇప్పుడు మన మధ్య ఆసీతలేదు. మనల్నిద్దర్నీ అన్యాయం చేసి చచ్చి పూరుకుంది. సీత చచ్చి పుణ్యం కట్టుకుంది. నేను గాని, మీరుగాని, ఇలా దూర దూరంగా బతికి సుఖపడేది అబద్ధం. ముందీ మాటకి వొప్పుకోండి.

చెన్న: నేనొప్పుకోను. సీత చావుతోనాకు సంబంధం లేదు. కేవలం నీ అమానుషత్వం భరించలేకనే సీత పోయింది. దాని బతుక్కిఉప్పు క్లాస్‌వన్ విలన్‌గాడివి.

చక్ర: (నవ్వేడు—విద్యుల్లాసంగా)

చెన్న: నల్లిలా నవ్వుతావెందుకు? నేనంటూన్న మాటలు నీకు పువ్వులల్లే తగుల్తున్నాయ్ తప్ప శూలాల్లా లేవు. అదే మరొకడైతే ఉరేసుకు చచ్చేవాడు. నీకు మానభిమానాలు బొత్తిగా లేవు గనకే ఛీ కొట్టినాఈ గడప దాటి వెళ్లడం లేదు.

చక్ర: ఎక్కడికి వెళ్లను?

చెన్న: ఏమో., అదినాకు తెలీదు. ఇక్కడొద్దంటున్నాను.

# ఆశ్రయం

చక్ర: ఇవాళమీరు గాకపోతే, నాకెవరుసార్ దిక్కు? సీతని పెళ్ళి చేసుకున్న మర్నాటి నుంచే దేవుడిలాటి అన్నయ్యని దూరం చేసుకున్నాను. ఇప్పుడు మళ్ళా ఏంమొహం పెట్టుకొని మా అన్నయ్య దగ్గరికి వెడతాను. ?

చెన్న: ఇంకేం చెప్పకు. రెండు రోజులు గడువిస్తాను. ఏదోఒక దారి చూచుకొని వెళ్ళిపోవడం నీకూ నాకూ మంచిది. దాసూ! నేను మేడ మీదకి వెడతాను. ఇంకోతడవ....ఎవరది?... మంజూగదూ. అది ఫోన్‌చేసినట్టు తెలిస్తే దాని అంతు చూస్తానని చెప్పు.

(మేడమీదికి వెళ్ళిపోయేడు క్షణాలు విరామం.)

చక్ర: రెండు రోజులు టైమిచ్చేట్ట ఫూల్! నన్ను అన్యాయం చేయాలనుకున్న మనిషి బతికి బయట పడలేదింతవరకూ. మావా! నీ అంతుచూచిగాని నేనిక్కడ్నుంచి కదలను తెలుసా? ఇవాళకాపోతే, రేపైనా దారికొస్తావని నెల్లాళ్ళుగా నీచావుకి వాయిదా వేస్తూ వొచ్చేను. రాస్కెల్! నాకు అల్టిమేటమ్ ఇచ్చేపాటి మనిషివా? (సీత ఫోటోవేపు నడుస్తూ అన్నాడు.) నాబతుకు నీబతుకుతో ముడి పడినట్టు తెలుసుకోలేకపోయేను సీతా! క్షమించు. మీనాన్న నామీద కత్తిగట్టేడు. కట్టు బట్టల్తో నన్ను వీధిలోకి తోలేస్తున్నాడు. నువ్వంటే నాకీ అవమానం జరిగేదా. ఆత్మసాక్షిగా నువ్వు చావాలని కోరుకోలేదు నేను. కాని కాని, ఇవాళ మీనాన్న చావుకినేనే కారణమవుతున్నాను. సీతా, నువ్వేంబాధపడకు ఎవడిచావు ఎవడిచేతుల్లో రాసి పెట్టివుందో సరిగ్గా అలాగే జరిగి తీరుతుంది. గనక మీ నాన్నని చంపే తప్పు నాదికాదు. అలారాసి పెట్టిన దేవుడిదే తప్పు. ఫిలసాఫికల్‌గా ఇదంతా 'మాయ' అని చెబుతున్నాను. నన్నూ, నా దుర్మార్గాన్నీ క్షమించు సీతా! క్షమించు.

(గ్లాసులో బ్రాందీపోంచుకుని, కొంచెంచప్పరించి, వొచ్చి సోఫాలో కూచున్నాడు. ఆగ్లాసుని చేతుల్తో రాస్తూ దాసుతో అన్నాడు).

చక్ర. లాభంలేదురా దాసూ! చేయిదాటిపోయేడు. మావరోజా ఇవాల్టితో పండిపోయింది.

దాసు: గట్టిగా అరవకుపాణీ! నాకేవిటో దడగావుంది.

చక్ర: నువ్వు తెచ్చింది ఇలా ఇవ్వు.

(దాసు, పాణికి ఓపొట్లమిచ్చేడు. దాన్ని ఆప్యాయంగా చూస్తూ పాణి అడిగేడు.)

చక్ర: ఎంత ముద్దొస్తుందిరా! ఏక్లాస్‌పాయిజనా?

దాసు: పేగులెక్కడివక్కడ మస్సై పోతాయి.

చక్ర: ఈపాణి నీకెన్నడూ అన్యాయం చేయలేదు. తమ్ముడూ! ఇంకా బాగుపడిపోతావు. నిజం చెప్పేదా దాసు! నీలో యింకా మంచితనం చావలేదు. గనుక కొంచెం ఖంగారు నీకు. మనం ఎన్నెన్ని ప్లాన్స్ వేశాం గాదురా? ఇవాల్టితో నాప్లాన్స్‌కీ, నీసేవలకీ గుడ్‌బై.

(విషాన్ని బ్రాందీ సీసాలో కలిపి అన్నాడు)

చక్ర: ఇది పుచ్చుకుని మావయ్య ఫినిష్. ఇది ఆత్మహత్య, హత్యా?—అవన్నీ నాకొదిలెయ్. అందులో నీసాయం అక్కర్లేదు. వెళ్ళి, మావయ్యని మెల్లిగా కిందికి లాక్కురా. పానీయం ఇద్దాం. నేను వెళ్ళి పోతున్నానని ఆమనిషికి తెలిస్తే గబ గబా మేడదిగి కిందికొస్తాడు. వెళ్ళి పోతున్నానని చెప్పు. వెళ్ళు. క్విక్.

(దాసు గుటకలు మింగుతూ మేడెక్కేడు. కాసేపటికి మేడమీది నుండి మాటలు వినిపించేయి.)

చెన్న: ఏవంటున్నాడు వాడు? వెళ్ళిపోతానంటున్నాడా?

(చక్రపాణి నవ్వుకుంటూ గదిలోకి వెళ్ళేడు)

దాసు: వెళ్ళే ప్రయత్నంలోనే వున్నాడండి.

చెన్న: నిజమే?

దాసు: కావలిస్తే, వొచ్చి చూడండనారా! ఎల్లాగా శోభనాద్రిగారింట్లో డిన్నరు టైమూ అయిందిగా. రండి.

(ఇద్దరూ మేడదిగుతూండగా చక్రపాణిసూటుకేసుతో గదిలోంచి బయటకొచ్చేడు. వాళ్ళిద్దర్నీ చూచి అన్నాడు—బాధగా)

చక్ర: వెళ్ళొస్తాను మావగారూ!...దాసూవెళ్ళొస్తా!

దాసు: ఎక్కడికి?

చక్ర: నాకు తెలీదు. ఎక్కడికైనా వెళ్ళిపోడానికి సిద్ధపడ్డాను. మీ అందరికీ దూరంగా వెళ్ళి బతుకుతాను.

దాసు: పాణీ!

చెన్న: నువ్వు బతిమలాడకు. అతన్నివెళ్ళపోనివ్వు.

చక్ర: ఏజన్మలో పాపం చేసుకున్నానోగాని దాసూ! ఇవాళ ఏకాకినై పోయేను.

చెన్న: కాకులూ, కుక్కలని ఉపన్యాసం చెప్పకోయ్. నాకు వొళ్ళుమంట. ఉపన్యాసాల్లో పుట్టి పెరుగుతున్న వాళ్ళము. మాకు చెప్పకు. వెళ్ళిపోతానంటున్నావు. చాలామంచి విషయమే చెప్పావు. చాలా సంతోషంగా వుంది. వెళ్ళిపో.

(చక్రపాణి సీతఫొటోవేపు చూచి, ఏదోగుర్తొచ్చిన వాడిలా నటించేడు. సూటుకేసుని కిందనుంచి అన్నాడు.)

చక్ర: మాపెళ్ళి ఫోటోలు గదిలో మరిచిపోయేను తెచ్చుకుంటాను.

(గదిలోకి వెళ్ళేడు)

చెన్న: (అనుమానం వొచ్చింది) వీడసలు వెళ్ళిపోతాడంటావా దాసూ!

దాసు: వెళ్ళేట్టే వున్నాడు సార్!

(విషం కలిపిన బ్రాందీని గ్లాసులో పోంచి తీసుకొచ్చి చెన్నకేశవులికిచ్చాడు.)

దాసు: పుచ్చుకోండి.

చెన్న: ఏంపుచ్చుకోడమో! ముందాశనిగాడు ఈయిల్లొదిలిపోతె, ఆనక పీపాలే పుచ్చుకోవచ్చు. వాడిని వెళ్ళిపోనివ్వు.

దాసు: (కులాసాగా నవ్వేడు) అతను వెళ్ళిపోతాడులెండి. అభయం మీకక్కర్లేదు. పుచ్చుకోండి. తర్వాత ఘనమైన డిన్నరు వుండనే వుంది.

చెన్న: పుచ్చుకోమంటావు. (రెండు గుటకలువేసి దాసువేపు తిరిగి అన్నాడు) ఏమిటోయ్‌దాసూ! కొంచెం కొత్తగా వుందే? (గ్లాసుని పూర్తి చేసేడు. ఖాళీగ్లాసుని దాసుతీసుకున్నాడు. మళ్ళానింపి ఇచ్చేడు. చెన్నకేశవులు రెండో తడవగూడా తాగేడు) అబ్బ దీందుంపతెగ. మనిషిని తోసి పారేస్తుంది. ఏం పవరూ!

(గబగబా వచ్చి సోఫాలో కూచున్నాడు).


(చక్రపాణి వుత్తచేతుల్తో తిరిగొచ్చేడు. అతన్ని చూచి చెన్నకేశవులు అన్నాడు)

చెన్న: ఫోటోలని వెళ్ళి ఖాళీ చేతుల్తో తిరిగొచ్చేవ్? ఏవిటి కథ.

చక్ర: (మెత్తగా నవ్వేడు)

చెన్న: పొద్దస్తమానం అంతసహ్యంగా నవ్వడంకంటే వేరే పన్లేదా ఏం? దాసూ, కథేవిటో కనుక్కో.

చక్ర: ఏంలేదు మావగారూ! మీకథ అడ్డంతిరిగింది.



చెన్న: అడ్డం తిరగడమేమిటి నీ తలకాయ్! ఇన్నాళ్లూ నిలువుగా నడిచిందా?

చక్ర: గుడ్ బై మావా! యూ ఆర్ గోయింగ్ టు హెల్!

చెన్న: అంటే?

చక్ర: నరకానికి వెడుతున్నారు. మరో రెండు నిముషాల్లో ఆ సోఫాలో కళ్లు మూసి, మూడో నిమిషంలో నరకంలో కళ్లు విప్పుతారు. (నవ్వేడు)

చెన్న: (చిరాకు కలిగింది.) ఏవిటా వెధవనవ్వు. అపు ముందు, తిన్నగాచెప్పు.


చక్ర: మిస్టర్ చెన్నకేశవులూ!

చెన్న: పళ్లూడ గొడతాను. ప్రజల్లా మాటాడకు. చిరాకు నాకు.

చక్ర: కొద్దిసేపట్లో మీరు చచ్చేది ఖాయం. మీరు త్రాగింది బ్రాందీ కాదు. విషం. ఆ విషాన్ని తీసుకొచ్చిందీ మీ అంగరక్షకుడు దాసు— థేంక్స్ దాసూ— ప్రయోగించింది నేను. థేంక్స్ దాసూ!

చెన్న: (చేతిలోని గ్లాసు కిందపడిపోయింది) టు వి...


సన్ లైట్ వల్ల ప్రతిమాటూ మీ బట్టలు అతికాంతిగా ఉతుకబడును





లింటాస్— S. 62-140 TL (R)

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

**1968—69 లో మీ అదృష్టము**

మీరు ఒక పోస్టు కార్డుమీద యే పుష్పము పేరునైనా వ్రాసి, మీ అడ్రసు తెలుపండి. మేము మీకు రాబోవు పన్నెండు నెలలో జరుగు ముఖ్య సంఘటనలు, అనగా వ్యాపారంలో లాభ నష్టాలు, సర్వీసులో ప్రమోషన్ ట్రాన్సుఫరు, పిల్లల జననం, వివాహం మరియు చెడు నక్షత్రాల శాంతి చేసుకొను విధానములు రు. 1-25 కే పంపెదము. పోస్టేజిఅదనం.



PT. DEV DUTT SHASTRI
RAJ JYOTSHI (MAP)
P.B 86, JULLUNDUR CITY.

**3 నెలలు ఉచిత బహుమతి**

స్త్రీలకు అందాన్నిచ్చే కాశ్మీర్ ఆర్ట్ చీరెలు: సరికొత్త ఆకర్షణీయమైన నమూనాలలోను రంగులలోను లభ్యం. బుటువులు గలవి. మావద్ద గలవు. పెద్ద సైజులలో మాత్రమే లభించును. 1 డిలక్స్-చీరెరు. 1! రు; 2 రు. 20రు; 3 కి రు. 28రు; 4 కి రు. 36/- రెండు లేక అంతకు పై చీరలకు ఆర్డరు పంపిన వారికి బ్లౌజు గుడ్డ ఉచితం. మీ ఆర్డరును పోస్టు పార్శిల్ ద్వారా పంపెదము.



ARVIND AGENCIES (APW-22)
P. B. 1408, Delhi-6.

**ఫోల్డింగ్ 50 షాట్ పిస్టల్**

లైసెన్సు అక్కరలేదు. అమెరికన్ మోడల్. దొంగలు క్రూరమృగముల నుండి రక్షించుకోండి. ఉల్లాస సమయాలు, నాటకాలకు ప్రశస్తమైనది.

ఆటోమేటిక్ 50 షాట్లు పేల్చుటుగలదు. తేలికైనది. ఇందు నుండి వెలువడు పెద్ద రవ్వలు మిమ్ములను కాపాడును. ధర: 50 షాట్లు నెం.33 రు.13/50. జర్మన్ మోడల్ నెం. 99 రు. 15/50. వి.పి. చార్జీలు రు. 2/50. లెదర్ కేస్ రు. 7/- అదనపుషాట్లు 100కి రు 5/-



GEM ARTS (WAPM 15)
P. Box 1325, Delhi 6

# ఆశ్రయం

ఏవిటిది? మోసం. విషం కలుపుతావా దాసూ? నీకు నేనేం అన్యాయం చేశాను? అమ్మమ్మ ఎంత పని చేశావురా దాసూ! (గట్టిగా అరిచేడు) దాసూ!

(దాసు తలొంచుకున్నాడు)

చెన్న: మాటాడరా వెధవా! ముందు ఫోన్‌చేయి, పోలీసుల్నీ, డాక్టర్నీ అందర్నీ రమ్మను. ఎంత నమ్మక ద్రోహంరా దాసూ!

(దాసు ఫోన్‌మీద చేయి పెట్టేడు. చక్రపాణి ఆచేతిని తొలగించేడు)

చక్ర: గిలగిలా తున్నుకు చచ్చేముందు నాకు క్షమాపణ చెప్పు మిస్టర్ చెన్నకేశవులు, నా గొప్పతనాన్ని మెచ్చుకొని మరీ చావు. సంతోషిస్తాను.

చెన్న: దాసూ!

దాసు: సార్!

చెన్న: ఫోన్ చేయరా బడుద్దాయ్.

దాసు: ఫోన్‌తో అవసరం లేదుసార్!

చెన్న: మీకుట్ర కాల్చి పారేయనూ! ఎందుకురా వేళాకోళం. ఫోన్ చేయరా గాడిద!

దాసు: ఈ ప్రపంచంలో సార్! అంతటా పాణిలే వుంటారనుకోకండి. మంచి వాళ్ళూ వున్నారు. నాకు మీమీదగాని, మీకు నామీద గాని పగలేదు. ఒక విధంగా నన్ను ఉద్ధరించింది మీరే! మిమ్మల్ని చంపుకునేంత ఫూల్‌నా సార్ నేను? నేను తెచ్చింది విషమని బ్రాందీలోకలిపి మీకివ్వమన్నాడు పాణి. అతని కుట్రేవిటో మీరు స్వయంగా చూడాలనే అభిప్రాయంతో నేనీ నాటకం ఆడేను. నేను తెచ్చింది విషంకాదు. మీకేం ఫర్లేదు. మీకంత నమ్మకం లేకపోతే, నేనూ ఈ బ్రాందినే తాగుతాను. చూడండి. (ఆ సీసాలోని బ్రాందినే గటగటా తాగేడు మూతి తుడుచుకున్నాడు) ఒరేయ్ పాణి! నిన్ను దెబ్బ తీసేన్రా. క్షమించు. ఈ విద్యలో ఏబీసీలు నేర్పిన మాష్టారువి. ఇవాళే గురుదక్షిణ సమర్పించుకున్నాను. గుర్తుందిట్రా పాణి! నీమోచేతి నీళ్ళుతాగే ఫూల్‌నని నన్ను నిర్లక్ష్యం చేసేవ్. దానికి నేను సిగ్గుపడి చావలేదు. నీ అల్పత్వం ఒక సహృదయుణ్ణి మింగుతుందంటే— ఇవాళ యింత ఎదిగిన మనిషిని గనుక సహించలేక పోయేను.

(చక్రపాణి కోపంతో వూగిపోయేడు)

చక్ర: స్కౌండ్రల్! నన్ను దెబ్బ తీస్తావుట్రా!

(దాసుమీదికి దూకబోయేడు. దాసు తప్పుకుని చక్రపాణిని చాచి కొట్టేడు. చక్రపాణి గుమ్మంమీద పడిపోయేడు)

దాసు: ఎదిగిపోయాన్రా! నిన్నుమించి ఎదిగేను. నామీద చెయ్యెత్తితే, నీరక్తాన్ని చూస్తాను.

చెన్న: (లేచినించున్నాడు) సెహభాష్ దాసూ! వెధవని పచ్చడిచేసి బయటికి తొయ్. అమ్మమ్మ...మనిషి ప్రాణాలే తీయబోయేడు. వీణ్ణి జన్మలో నమ్మరాదు.

(ఫోన్ మోగింది. దాసుపుచ్చుకున్నాడు. కాసేపు విన్నాడు. మవుత్‌పీస్‌మూసి చెన్నకేశవులో అన్నాడు)

దాసు: డిన్నర్‌కి రావలసిన వాళ్లంతా ఒచ్చేరుట.... మనదే ఆలిస్యం..

చెన్న: ఒచ్చేస్తున్నామని చెప్పు.

దాసు: ఇదిగో ఇప్పుడే ఒస్తున్నాంసార్....థేంక్యూ. (ఫోన్‌పెట్టేసేడు)

చెన్న: (చక్రపాణితో) నాకింత ద్రోహం తలపెట్టిన నిన్ను క్షమించగలుగుతున్నానంటే, అది కేవలం మీ పెద్దల అదృష్టం. వెళ్లిపో పాణి! మళ్ళా ఈజీవితంలో నాకు నీ మొహం చూపకు. ఇప్పుడు మేము అర్జంటుగా బయటకు పోతున్నాం. మళ్ళా మేమిక్కడికి ఒచ్చే వేళకి నువ్వుండకూడదు. ఉంటే —నీప్రాణానికే ముప్పు. రా, దాసూ! వెడదాం.

(ఇద్దరూ వెళ్లిపోయేరు. కారు కదలిన శబ్దమైంది. చక్రపాణి ఇందాకటి బ్రాందిసీసా వాసన చూసేడు. మిగిలిన బ్రాందీనంతా ఒక గుక్కలో తాగేసి, కసిగా అన్నాడు.)

చక్ర: మోసం. దగా. కుట్ర. దాసొరేయ్‌నిన్ను పెంచింది నేనురా! నేను. ఆఫ్టరాల్ నీడిగ్రీ నిన్ను ఉద్ధరించేదిట్రా? ఆ డిగ్రీతో గుమాస్తాగాడివై అడుక్కుతినే వాడివి. విశ్వాసంలేని జంతువ్వురా నువ్వు. ఎదిగిపోయేవా? ఈ మావకి ఎన్నికల్లో సాయపడ్డది నేను. మీరిద్దరూ కలిసి నావిూగ దెబ్బ తీస్తారుట్రా. ఛీ... మీ బతుకులు తగులబడిపోను. సాయం చేసిన మనుష్యుల్నే మరిచిపోయే పురుగుల్లా మీరు! ఐ హేట్ యు రాస్కెల్స్. (సీత ఫొటోచూచి అన్నాడు) ఎన్నాళ్లో కష్టపడి అందమైన వల తయారు చేసేను. ఆ వలలో మీరంతా చిక్కేరని సంబరపడ్డాను. చివరికి సీతా. నేనే ఫూల్‌నైపోయేను నావలలో నేనే యిరుక్కున్నాను. పిటీ! (ఒక నిశ్చయానికి ఒచ్చేడు) సీతా— —నాకు సరైన పనిష్మెంట్ నేనే నిర్ణయించుకున్నాను. ఈ పురుగుల చేత నాకు పనిష్మెంట్ దొరకదు. (లోపలికి వెళ్లి పెట్రోలు డబ్బా పట్టుకొచ్చేడు) నేనెలాగు చావాలి. నా చావువల్ల నష్టం నాకొక్కడికేకాదు. ఈ ఇంట్లో పెట్రోలు పోస్తాను. విలువైన వస్తువులూ, డబ్బూ, కాగితాలూ, ఫైళ్ళూ—ఇంత పెద్ద మేడా—అన్నింటికీ నిప్పంటిస్తాను. (పెట్రోలు పోయడం ప్రారంభించేడు) ఇక్కడ భగభగమండే మంటల్లో, కాలిపోతూన్న మీనాన్న ఐశ్వర్యంతో పాటూ నేనూ మసైపోతాను. నేనొక్కణ్ణీ చావను. ఈ ఇంట్లో ఒక్క ఒస్తువునీ భద్రంగా వుంచను ఫినిష్..... ఇవాళిక్కడ సర్వనాశనం. (పిచ్చిగా నవ్వేస్తూ— మేడమీదికి పరుగెత్తి అక్కడ గూడా పెట్రోలు పోసి కిందకి దిగొచ్చేడు) ఇవాళ తరీకేమిటో తెలీదు. ఈరోజుతో ఈ ప్లాన్సు మాస్టర్ బతుక్కి జనగణమన... సీతా.... ఒచ్చేస్తున్నా. నిన్ను కలుసుకుంటాను. అక్కడ మాత్రం సీతా, నిన్ను పువ్వుల్లో పెట్టి గౌరవిస్తాను.

(అగ్గిపెట్టి తీయబోతుండగా సత్యం అకస్మాత్తుగా అక్కడికొచ్చి, అగ్గిపెట్టిని లాక్కున్నాడు.)

సత్యం: నీకు పిచ్చెక్కింది కాబోలు!

చక్ర: వెళ్లిపో సత్యం! మీరంతా దేవుళ్ళు. ఈ యిది

ట్లోకి మీరు రాకూడదు. చేతులెత్తి నమస్కారం చేస్తాను. వెళ్ళిపో. ప్లీజ్.... వెళ్ళిపో.

సత్య: చాలా మారిపోయేవు పాణి!

చక్ర: సీతలేదు సత్యం. అందుచేత నాకిక్కడ చోటు లేదు. ఇక్కడ మనుషుల్ని నేనే పెంచేను. వాళ్ళేమొ విశ్వాసంలేనిఘాతకులైయ్యేరు. నన్నిప్పుడు వీధులపాలు గమ్మని ఈగని తోలుతున్నట్టు తోలుతున్నారు. సీతలేని నా బతుకులో ఇకసుఖం లేదని తెలుసుకున్నాను సత్యం!

సత్య: చాలా ఆలస్యంగా తెలుసుకున్నావు. మొదట్నుంచీ మా హెచ్చరికలు నువ్వు వినలేదు. నీ అహమే నిన్నోడించింది. మహామేధావినని విర్రవీగేవు. చూడిప్పుడు. పోనీలే పాణి! అయిందేదో అయిపోయింది. నా వెంటరా, ఈ ప్రపంచం చాలా విశాలమైంది. ఎక్కడో చోట బతక్కపోలేవు. ఒచ్చేయ్.

చక్ర: రాను. నేనెక్కడికీ రాను. నేనిక్కడ, ఇప్పుడే చావాలి. నేను జీవితానికి భయపడి చావడం లేదు. బతకడమెలారా దేవుడా అని బాధపడటంలేదు. దేవతని పోగొట్టుకుని, అల్పులతో అవమానం పొందినందుకే చచ్చిపోతున్నాను. తెలసా? కాని సత్యం— నేను సీతలాగా ఎక్కడో చావను. ఇక్కడున్న ఇన్ని హంగులమధ్య మహారాజులా చస్తాను. వెళ్ళిపో సత్యం. కాలాన్ని వృధా చేయనివ్వకు. ఆ అగ్గిపెట్టిచ్చి నీ దారిని నువ్వు వెళ్ళు. నిమిషాలమీద పని. ఆకాశాన్నంటే మంటలు. నిక్షేపంలాంటి మేడకి నిప్పంటుకున్నదని తెలిసి మావగుండె ఆగి చస్తాడు. వెళ్ళిపో సత్యం. నా ప్రయత్నానికి అడ్డు రావద్దు.

సత్య: నామాటమీద నీకెప్పట్నుంచో నిర్లక్ష్యంగదూ?

చక్ర: ఇవాళ ఆ రూల్‌ని అతిక్రమించలేను. నన్ను చావనివ్వు.

సత్య: నిజంగానే చస్తావా?

చక్ర: అయిదు నిమిషాలాగి ఒస్తే ఆ ప్రశ్న నా శవాన్నే అడిగేవాడివి. లేకపోతే ఈ ప్రయత్నమంతా ఎందుకట? ఒక ఆడకూతురిని ఉసురు పెట్టేనోయ్. దానికి ప్రాయశ్చిత్తం యివాళ చేసుకుంటున్నాను.

(అకస్మాత్తుగా సీతపాడేపాట చక్రపాణికి వినిపించింది)

చక్ర: (గట్టిగా అరిచేడు) సత్యం!

సత్య: ఏమిటీ?

చక్ర: పాట. సీతపాట. సీత ఎక్కడ్నుంచో పాడుతోంది. నా సీత పాడుతుందోయ్. సీతా! (పరుగెత్తబోయేడు. కాని సత్యం అతన్ని పట్టుకు ఆపేడు.)

సత్య: ఎక్కడికి ?

చక్ర : సీత దగ్గిరకి. సీత పాడింది. నీకు వినపళ్ళేదా?

సత్య : లేదు. అదంతా నీ భ్రమ. ఇంకెక్కడిసీత.

చక్ర: సీత పాటని నేనంత తొరగా మరచిపోలేను. సీతే పాడింది. రావోయ్ సత్యం.

సత్య: నిన్ను చూస్తుంటే జాలి కలుగుతోంది. ఇంత ప్రేమనీ ఎలా దాచుకున్నావ్ పాణీ? ఇంత ప్రేమనీ సీతకి అందజేసివుంటే మీ బతుకులో వెన్నెల నిండేదిగదూ?

చక్ర: అంతేనంటావా? ఇదంతా నా భ్రమేనా? సీత పాటకాదా? సీత రాలేదా? (ఏడుపొచ్చింది) సీతా! ఐ యామె ఫూల్! పాపిని.....నాకు గుర్తుకురాకు సీతా.

(మళ్ళా అతనికి సీత పాట వినిపించడంతో పిచ్చెక్కినట్టయింది. సత్యాన్ని బతుమిలాడే ధోరణితో అడిగేడు.)

చక్ర: ఇప్పుడేమంటావ్? ఇప్పుడు నీకూ వినిపించిందా సత్యం? వినిపించిందని చెప్పవోయ్.... నా సీత బతికేవుందని చెప్పు. నా కోసం..... చెప్పవోయ్. (గాద్గదికంగా అన్నాడు) నాకు పిచ్చెక్కుతోంది సత్యం. సీత శాపం పెట్టింది.

సత్య: (చక్రపాణిని కూచో పెట్టేడు) ఇవాళ నీలో ఇంత గొప్ప మార్పు కలిగినందుకు ఆశ్చర్యపోవడమేకాదు, ఆనందిస్తున్నాను. సీతపట్ల నీ ప్రేమని గుర్తించింతర్వాత మనసూగిపోతోంది. ఈ స్థితి సీతకి తెలియజేయాలి.

చక్ర: సీతకి చెబుతావా? సీత?

సత్య: బతికేవుంది.

(చక్రపాణి చివాలున లేచి నించున్నాడు.)

చక్ర: ఎక్కడ?

సత్య: ఈ ఇంట్లో సీతకి సుఖంలేని విషయం నేనూ సుబ్బారావూ గమనించాం. ఆనాడు సీత మనందరిలోనూ అన్నది, బతకలేనని. మీ కెవ్వరికీ తెలీకుండా సీతని సుబ్బారావు తీసుకెళ్ళిపోయేడు. సీత చచ్చిపోయినట్టుగా వాతావరణం సృష్టించడం మహా సుళువైపోయింది.

చక్ర: సీతా! (గట్టిగా పిలిచేడు) సీతా.......(పరుగెత్తి వెళ్ళపోయేడు. గుమ్మంలో సీతా, సుబ్బారావూ నించున్నారు. చక్రపాణి కళ్ళల్లో నీళ్ళు గిర్రున తిరిగేయి. గబ గబా వెళ్ళి సీత చేతుల్ని పుచ్చుకున్నాడు.) సీతా క్షమించు. నేను అల్పుడ్ని సీతా......క్షమించు.

(సీత, తప్పన్నట్టు సైగచేసి చక్రపాణిపాదాల్ని తాకింది.)

సుబ్బా: కొంచెం లేటయితే బావగారూ! ఇక్కడ లంకాదహనం సీను చూచేవాళ్లము.

(ఫోన్ మోగింది. చక్రపాణి ఫోన్ తీసుకున్నాడు. రెండు క్షణాలు విన్నాడు.)

చక్ర: స్టాపిట్.....ఇంతవరకూ మీరు మాటాడింది చక్రపాణితోనే. మామలేడు. మామ సంగతి తెలీదు. క్షీరసాగరంగారూ! మరో విషయం— రేపట్నుంచి ఈ ఫోన్‌లో మీరు నా గొంతు వినలేరు.....అదంతె. (ఫోన్ పెట్టేడు. సూటుకేసు పుచ్చుకున్నాడు.) పద సీతా! నీ యిష్టమొచ్చిన చోటుకి వెడదాం. ఈ నరకం మనకొద్దు. సత్యం—నేను సాధు జంతువునయ్యే నన్న నమ్మకం నీ కిప్పటికైనా కలుగుతే, నాకో మంచి దారి చూపించి పుణ్యం కట్టుకో. రండి. పోదాం.

(వాళ్లంతా కదిలి వెళ్ళబోతుండగా చెన్నకేశవులు దారిలో ఎదురొచ్చేడు.)

చెన్న: దాసూ! ఏమిటోయ్ ఇది? డిన్నరన్నావ్. తరేపదమన్నాను. దార్లో కారు వెనక్కి తిప్పి ఇంటికన్నావ్. కానివ్వు నీ యిష్టమన్నాను. ఇక్కడీ విడ్డూరం నీకు ముందే తెలుసా?

దాసు: ఈ విడ్డూరం తెలీదుగాని సార్! పాణిగాడు ప్రమాద మేదోచేస్తాడనే బెంగతో ఇంటికివెడదామన్నాను. అంతె.

(సీత చేతిని పుచ్చుకుని చక్రపాణి బయటికి వెళ్ళబోయేడు. చక్రపాణి చేతిలోని సూటుకేసు లాక్కుని చెన్నకేశవులు మేడ మెట్లెక్కుతూ అన్నాడు.)

చెన్న: దాసూ! తలుపులు బిగించు. ఎవర్నీ వెళ్ళనీకు. అల్లుడు ఇంటినిండా పెట్రోలుపోసినట్టున్నాడు. కడిగించు. ఇది నరకంకాదు—స్వర్గమని మీ ఫ్రండుతో చెప్పు. అంతే. ఎవరైనా ఈ ఇంట్లోంచి కదిలేరా? నిన్ను కాల్చిపారేస్తాను. తలుపెయ్ ముందు.

(తెరపడిపోయింది!)

(అయిపోయింది) ●

[ఈ నాటకం ప్రదర్శించదలుచుకున్న వారికి రచయిత అనుమతి ఎంతైనా అవసరం! చట్టం మాటకాదుగానీ, రచయితని గుర్తుంచుకోడం మంచిది.

—రచయిత ]

